మా అక్షరాలు - నిజాల నిప్పుకణికలు

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి : 5 పేజీలు - 8
సంచిక : 211 వెల - రూ 5:00

Email: prajamantalu@gmail.com www.prajamantalu.com ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon, Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnag Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yad

మంగళవారం 08 అక్టోబర్ 2024

# సింగరేణిని అగ్రగామిగా నిలపాలి

సింగరేణిని అన్నివిధాలా ఆదుకుంటాం

- ప్రజాభవన్‌లో కార్మికులకు బోనస్ చెక్కులను పంపిణీ చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

వార్తా 2లో..

- పాల్గొన్న మంత్రి శ్రీధర్‌బాబు, ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్..



# వారు అభివృద్ధికి ఆటంకంగా మారారు

- మావోయిస్టులను నిర్మూలిస్తాం • రాష్ట్రాలు సహకరించాలి
- తగ్గుతున్న మావోయిస్టుల ప్రభావం
- పూర్తి అంతానికి కలిసి పనిచేద్దాం
- ఆయుధాలు వదిలేసిన 13 వేల మందికి పైగా సభ్యులు
- ఛత్తీస్‌గఢ్ విజయం అందరికీ ప్రేరణ
- గిరిజనులకు అభివృద్ధి పథకాలు చేర్చాలన్నదే లక్ష్యం
- మావోయిస్ట్ ప్రభావిత రాష్ట్రాల సమావేశంలో అమిత్ షా

న్యూఢిల్లీ, (ప్రజా మంటలు): మావోయిస్టు తీవ్రవాదం తుదిదశకు చేరుకుందని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పేర్కొన్నారు. మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాలపై కేంద్రం దృష్టిపెట్టినట్లు తెలిపారు. అమిత్ షా అధ్యక్షతన మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాల సీఎంల సదస్సు ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో ప్రారంభమైంది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మావోయిస్టు తీవ్రవాదం అంతం కోసం అన్ని రాష్ట్రాలు సహకరించాలని పిలుపునిచ్చారు. దేశంలో మావోయిస్టు తీవ్రవాదం తుదిదశకు చేరింది. మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాలపై కేంద్ర ప్రభుత్వం దృష్టిపెట్టింది. ఇప్పటివరకు 13 వేల మందికి పైగా మావోయిస్టులు ఆయుధాలు వదిలేశారు. 2024లో 202 మంది మావోయిస్టులు మృతిచెందగా.. 723 మంది లొంగిపోయారు. భవిష్యత్తులో మరింత స్ఫూర్తితో ఒకే లక్ష్యంతో ముందుకెళ్లాలి. ఛత్తీస్‌గఢ్ విజయం అందరికీ ప్రేరణగా నిలుస్తోంది. అక్కడ కొందరు మావోయిస్టులు లొంగిపోయారని అమిత్ షా పేర్కొన్నారు. మావోయిస్టు రహితంగా మార్చేందుకు అన్ని రాష్ట్రాలు సహకరించాలని షా పిలుపునిచ్చారు. ఈసందర్భంగా ఛత్తీస్‌గఢ్ సీఎం, డీజీపీని ఆయన అభినందించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాల ప్రయోజనాలు ప్రజలకు చేరవేయడమే లక్ష్యంగా పెట్టుకున్నామని పేర్కొన్నారు. పదేళ్లలో మోదీ సర్కార్ చేసిన అభివృద్ధి గురించి వివరించారు. 'పదేళ్లలో 11,500 కిలోమీటర్ల మేర రోడ్ నెట్‌వర్క్‌తో

మిగతా 2లో..

# చెరువులకు పూర్వ వైభవం

- పరిరక్షణపై లేక్ ప్రొటెక్షన్ కమిటీ సమావేశం
- చెరువులు, ప్రభుత్వ స్థలాలు, పార్కుల స్థలాలలపై నిరంతరం నిఘా
- ఆక్రమణలకు ఆస్కారం లేకుండా యాప్‌ను తీసుకురానున్న హైడ్రా



హైదరాబాద్, (ప్రజా మంటలు): చెరువుల ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ల గుర్తించేందుకు ఇరిగేషన్, రెవెన్యూ, నేషనల్ రిమోట్ సెన్సింగ్ ఏజెన్సీ, స్టేట్ రిమోట్ సెన్సింగ్ అప్లికేషన్ సెంటర్, సర్వే ఆఫ్ ఇండియా అధికారులతో సోమవారం హైడ్రా కమిషనర్ లేక్ ప్రొటక్షన్ కమిటీ ఛైర్మెన్ ఏవీ రంగనాథ్ సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో నగరంలో చెరువులు, ప్రభుత్వ స్థలాలు, పార్కులు, ప్రజావసరాలకు నిర్దేశించిన స్థలాలు ఆక్రమణలకు గురి కాకుండా.. నిరంతరం నిఘా పెట్టేందుకు హైడ్రా చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. ఆక్రమణలకు ఆస్కారం లేకుండా

మిగతా 2లో..

# తొక్కిసలాట కాదు.. ఉక్కపోత వల్లే మరణాలు

- చెన్నై ఎయిర్‌షో ఘటనపై డిఎంకె వివరణ



చెన్నై (ప్రజా మంటలు): తమిళనాడులోని మెరీనా బీచ్ రోడ్డులో ఆదివారం నిర్వహించిన వైమానిక దళ ఎయిర్ షోలో చోటుచేసుకున్న విషాదంలో ఐదుగురు మృతి చెందారు. దాంతో డీఎంకే ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. తొక్కిసలాట, నిర్వహణలోపం వల్ల ఈ పరిస్థితి తలెత్తలేదని రాష్ట్ర ప్రభుత్వం ఆ విమర్శలకు బదులిచ్చింది. అస్వస్థతతో ఆస్పత్రిలో చేరిన చాలామంది డిశ్చార్జి అయ్యారని, రాజీవ్‌గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఇద్దరి పరిస్థితి

మిగతా 2లో..




వచ్చాయండి హర్యానా కాశ్మీరు ఎగ్జిట్ పోల్స్, అనుకున్నట్టే పనిచేసింది ఏడు గారంటీల పల్స్!

తగ్గుతున్న నమోజీ ఛరిష్మా వాడిపోతున్న కమలం జోష్, ఆత్మరక్షణలో బీజేపీ కాంగ్రెస్ ఫుల్ ఖుష్ !

- న్యాలకంటి నారాయణ
9346200066

# హైదరాబాద్ సీఎస్ఎంపీని అమృత్ 2.0లో చేర్చండి

- లేదంటే ప్రత్యేక ప్రాజెక్టుగా గుర్తించి నిధులివ్వండి
- మెట్రో రైలు రెండో దశకు మద్దతు ఇవ్వండి
- కేంద్రమంత్రి ఖట్టర్‌కు సీఎం రేవంత్ వినతి



హైదరాబాద్, (ప్రజా మంటలు): హైదరాబాద్ సమగ్ర సీవరేజీ మాస్టర్ ప్లాన్‌ను (సీఎస్ఎంపీ) అమృత్ 2.0లో చేర్చాలని లేదా ప్రత్యేక ప్రాజెక్టుగా చేపట్టాలని కేంద్ర పట్టణాభివృద్ధి, గృహ నిర్మాణ శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌కు

మిగతా 2లో..



# వరదనష్టం పనులకు సాయమందించండి

- రూ.11,713 కోట్లు విడుదల చేయండి
- రాష్ట్ర పునర్విభజన సమస్యలు పరిష్కరించండి
- అమిత్‌షాకు సీఎం రేవంత్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, (ప్రజా మంటలు): తెలంగాణలో భారీ వర్షాలతో దెబ్బతిన్న మౌలిక వసతుల పునరుద్ధరణ,

మిగతా 2లో..

# వదంతులు నమ్మొద్దు

- ఫ్యామిలీ డిజిటల్ కార్డు పొందేందుకు ఎలాంటి దరఖాస్తులు విడుదల చేయలేదు..
- పౌరసరఫరాల శాఖ ప్రకటన

2లో..

## ట్రస్మా యాజమాన్యాల సహకారంతో

# స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉంటా..

**పట్టభద్రులు, నిరుద్యోగుల తరుపున గళం వినిపిస్తా: ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు**








భీమదేవరపల్లి అక్టోబర్ 07 (ప్రజామంటలు) : మెదక్, కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో గెలిపించి శాసన మండలికి పంపిస్తే ఉద్యోగ, నిరుద్యోగుల తరపున గొంతు వినిపిస్తానని ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ స్థానిక ఎస్ ఆర్ కె పాఠశాలలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం ట్రస్మా రాష్ట్ర ముఖ్య సలహాదారులుగా, రాష్ట్ర, జిల్లా మాజీ అధ్యక్షులుగా వివిధ హోదాలలో పనిచేసిన అనుభవంతో గతంలో ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీలో ఉన్నానని అన్నారు. కానీ బిఆర్ఎస్ టికెట్ ఇస్తానని చివరి నిమిషంలో అప్పటి రాజకీయ సమీకరణల నేపథ్యంలో తనకు టికెట్ కేటాయించలేదన్నారు. కాగా సంఘం ప్రయోజనాల కోసం పోటీ నుండి తప్పుకోవడం జరిగిందని అన్నారు. గతంలో జరిగిన పొరపాటు పునరావృతం కాకుండా ఈసారి పార్టీలకతీతంగా స్వతంత్ర అభ్యర్థిగా పోటీలో ఉండబోతున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో ప్రతిరోజు అన్ని రంగాలలో పనిచేస్తున్న పట్టభద్రులను కలుస్తూ సమస్యలు తెలుసుకుంటున్నామని అన్నారు. గత, ప్రస్తుత ప్రభుత్వాలు నిరుద్యోగులను పట్టించుకోవడంలేదని, అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగ భృతి హామీ ఇచ్చి నిలబెట్టుకోలేదని, ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగుల పట్ల నిర్లక్ష్య ధోరణి వహిస్తుందని ఆరోపించారు. ఉద్యోగులకు పెన్షన్ ఇతర బెన్ఫిట్స్ అందడం లేదని తాను శాసనమండలిలో వారి తరపున పోరాడుతానని అన్నారు. ఫీజు రియంబర్స్మెంట్ అందక పోవడంతో విద్యార్థుల చదువులపై ప్రభావం పడుతుందని అన్నారు. ఉమ్మడి జిల్లాలలో క్షేత్రస్థాయిలో వెళ్లి సమస్యలు తెలుసుకుంటున్నామని ఎమ్మెల్సీగా గెలుపొందగానే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. పట్టభద్రులందరూ నవంబర్ 6 లోపు తమ ఓటు నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం పట్టబద్రుల అప్లికేషన్ దరఖాస్తులను విలేకరుల సమక్షంలో విడుదల చేశారు. నియోజకవర్గంలోని ప్రతి ప్రైవేట్ పాఠశాలలో ఉచితంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ దరఖాస్తును నమోదు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు కాశిరెడ్డి ఆదిరెడ్డి, హుస్నాబాద్ నియోజకవర్గ అధ్యక్షులు కాయిత నారాయణరెడ్డి, కరీంనగర్ జిల్లా ట్రెజరర్ రంగు శ్రీనివాస్, బుర్ర రాజేందర్, సమ్మిరెడ్డి, నరసింహారెడ్డి, దస్తరి ఉమామహేశ్వర్, రమేష్, మల్లేష్, శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా నాడి




# ప్రజావాణికి ఆలస్యంగా హాజరైన మున్సిపల్ కమిషనర్ పై ఇన్చార్జి కలెక్టర్ ఆగ్రహం



జగిత్యాల అక్టోబర్ 7 ప్రజా మంటలు ప్రతి వారం ప్రజావాణి కార్యక్రమం జిల్లా కేంద్రంలో కొనసాగుతుండగా జిల్లా లోని నలుమూలల నుండి ప్రజలు తమ సమస్యలను విన్నవించుకోవడానికి ప్రజావాణికి రావడం జరుగుతుంది. కాగా మున్సిపల్ కమిషనర్ ప్రజావాణికి ఆలస్యంగా రావడంతో ఇన్చార్జి కలెక్టర్ కమిషనర్ ను ఉద్దేశించి ఆలస్యంగా రావడం పై పరుష పదజాలం వాడినట్లుగా భావించి మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య తాను గ్రూప్ వన్ ఆఫీసర్ నని తనను ఒక అధికారిగా గుర్తించాలన్నట్లుగా ఇన్చార్జి కలెక్టర్ తో మాట్లాడుతూ ఆలస్యంగా రావడానికి స్థానిక ఎమ్మెల్యే తో కలిసి డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పరిశీలనకు వెళ్లినానని తనకు ఇన్చార్జి కలెక్టర్ సిసి ఫోన్ చేయగా తాను ఎమ్మెల్యే తో కలిసి ఉన్నానని సి సి కి సమాచారం తెలిపినానని అయినప్పటికీ తనను ఒకింత బాధ కలిగే విధంగా ఇన్చార్జి కలెక్టర్ ప్రజావాణిలోనే పరుష పదజాలం వాడడం సరికాదని తన వివరణను మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య తెలియజేశారు.

మొదటి పేజీ తరువాయి

# వారు అభివృద్ధికి ఆటంకంగా మారారు

పాటు 15,300 సెల్‌ఫోన్ టవర్లను ఏర్పాటుచేశాం. 165 ఏకలవ్య ఆదర్శ పాఠశాలలు ఏర్పాటుచేశాం. గతంలో హింసాత్మక ఘటనలు 16,400కు పైగా జరిగాయి. ప్రస్తుతం ఇలాంటి ఘటనలు 7,700లకు తగ్గాయని వెల్లడించారు. పౌరులు, భద్రతా బలగాల మరణాలు 70 శాతం తగ్గాయి. హింస ప్రభావిత జిల్లాలు 96 నుంచి 42కు తగ్గాయి. హింసాత్మక ఘటనలు నమోదయ్యే పోలీసుస్టేషన్ల సంఖ్య 465 నుంచి 171కి తగ్గింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతోనే ఇది సాధ్యమైందని అమిత్ షా పేర్కొన్నారు.హింస మార్గంలో ఏం సాధించలేమని.. జన జీవన స్రవంతిలో కలవాలని మావోయిస్టులకు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. హింస మార్గాన్ని వీడే మావోయిస్టుల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. వాటిని వినియోగించుకుని ప్రజల్లోకి రావాలని మావోయిస్టుల కు ఈ సందర్భంగా కేంద్ర మంత్రి అమిత్ షా సూచించారు. ఈ సమావేశంలో 2023, మార్చి 31వ తేదీ నాటికి దేశంలో నక్సలిజం అంతం, అర్బన్ నక్సల్స్ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి అమిత్ షా మాట్లాడుతూ.. మావోయిస్టు కార్యకలాపాలను కట్టడి చేయడంతో పాటు పోలీస్ సామర్థ్యాన్ని పెంపొందించడంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర చాలా బాగా పనిచేశాయని ఆయన పేర్కొన్నారు. మోదీ ప్రభుత్వం వికసిత భారత్ లక్ష్యంగా పని చేస్తుందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అయితే వికసిత భారత్ సాధించాలంటే గిరిజనులు, ఆదివాసీలు సైతం అందులో భాగస్వామ్యం కావాలన్నారు. ఈనీ ప్రభుత్వ ఫలాలు గిరిజనులు, ఆదివాసీలకు అందకుండా మావోయిస్టులు అడ్డుకుంటున్నారని కేంద్ర మంత్రి అమిత్ షా మండిపడ్డారు. రహదారులు, టవర్లు, చివరకు విద్య, వైద్యం సైతం వీరికి చేరనివ్వడం లేదన్నారు. అయితే గత కొన్నేళ్లుగా మావోయిస్టు సమస్యను ఎదుర్కొనే విషయంలో మోదీ సర్కార్ గణనీయమైన పురోగతి సాధించిందని ఆయన పేర్కొన్నారు. 2022లో తొలి సారి మావోయిస్టు హింస కారణంగా జరిగిన మరణాల సంఖ్య 100 కంటే తక్కువ నమోదయిందని వివరించారు. అలాగే మావోయిస్టుల ప్రభావిత గిరిజన ఆదివాసీ ప్రాంతాలకు ప్రభుత్వ ఫలాలు, పథకాలు సైతం వేగంగా చేరుతున్నాయని తెలిపారు. మావోయిస్టుల సమస్యను అధిగమించేందుకు బహుముఖ వ్యూహాన్ని సైతం అమలు చేస్తున్నామన్నారు. దీంతో ఈ సమస్యను చాలా సమర్థవంతంగా ఎదుర్కొంటున్నామని చెప్పారు. ఈ క్రమంలో వివిధ రాష్ట్రాల పోలీస్ విభాగాలు సైతం చాలా బాగా పని చేస్తున్నాయన్నారు. ఇక ఎన్‌కౌంటర్‌లలో గాయపడిన భద్రత బలగాలను త్వరితగతిన వైద్య చికిత్స అందించేందుకు హెలికాప్టర్ సేవలను వినియోగిస్తున్నామని గుర్తు చేశారు. అయితే ఈ ఏడాది ఛత్తీస్‌గఢ్‌లో వామపక్ష తీవ్రవాదంపై పైచేయి సాధించామని హోం మంత్రి అమిత్ షా ఈ సందర్భంగా వివరించారు. ఈ సమీక్షా సమావేశానికి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డితోపాటు ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఇక ఆంధ్రప్రదేశ్ నుంచి హోం శాఖ మంత్రి వంగలపూడి అనితతోపాటు డీజీపీ ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. అలాగే జార్ఖండ్, బిహార్, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, ఒడిశా రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరయ్యారు. మరోవైపు భవిష్యత్తులో వామపక్ష తీవ్రవాదం దేశానికి ముప్పుగా పరిణమిస్తుందని కేంద్రంలోని మోదీ సర్కార్ భావిస్తుంది. ఆ క్రమంలో వామపక్ష తీవ్రవాదాన్ని అంతం చేసేందుక చర్యలు చేపట్టింది. ఆ క్రమంలో దశాబ్దాల క్రితం నేపాల్ నుంచి ఆంధ్రప్రదేశ్ వరకు పశుపతి టూ తిరుపతి కారిడార్ ఏర్పాటు చేసేందుకు మావోయిస్టులు ఉపక్రమించారు. అయితే దీనిని సైతం మోదీ సర్కార్ ధ్వంసం చేసిన విషయాన్ని ఇటీవల కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. ఇంకోవైపు సెప్టెంబర్ 21 నుంచి అక్టోబర్ 20వ తేదీ వరకు మావోయిస్టులు వార్షికోత్సవాలు జరపాలంటూ కేడర్‌కు పిలుపు నిచ్చింది. అలాంటి వేళ.. ఛత్తీస్‌గఢ్‌లో శనివారం భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ ఎన్‌కౌంటర్‌లో దాదాపు 35 మంది మావోయిస్టులు మృతి చెందినట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఇక ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టుల ఏరివేతకు భద్రత దళాలు ముమ్మర చర్యలు చేపట్టారు. ఈ నేపథ్యంలో మావోయిస్టులు ఛత్తీస్‌గఢ్ సరిహద్దు రాష్ట్రాల్లోకి వెళ్లకుండా ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు గట్టి చర్యలు తీసుకున్నాయి. అందులో భాగంగా ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల వద్ద భారీగా భద్రతా దళాలను మోహరించారు. ఇక దేశంలో మావోయిస్టులను నిర్మూలించేందుకు కేంద్రం ఆపరేషన్ కగార్ చేపట్టిన సంగతి తెలిసిందే.

# తొక్కిసలాట కాదు.. ఉక్కపోత వల్లే మరణాలు

నిలకడగా ఉందని డీఎంకే నేత శరవణన్ అన్నాదురై వెల్లడించారు. భారీగా వైమానిక విన్యాసాలు నిర్వహిస్తున్నట్లు విస్తృతంగా ప్రచారం జరిగింది. ఆదివారం సుమారు 15 లక్షల మంది వచ్చినట్లు రక్షణదళాలు ప్రకటించాయి. తీరం వెంబడి 14-15 కి.మీ. మేర జనాలు గుమిగూడారు. ప్రారంభ సమయానికే చాలా దారులు మూసుకుపోయాయి. కార్యక్రమం పూర్తవగానే ఎవరూ, ఎటూ వెళ్లలేని పరిస్థితి. బీచ్ రోడ్డులో నీటివసతి లేకపోవడం, ఎండ తీవ్రత పెరగడంతో బాధితుల సంఖ్య పెరిగింది. ట్రాఫిక్ ఇబ్బందులను తప్పించుకునేందుకు పలువురు సబర్బన్, మెట్రో రైళ్లను ఆశ్రయించగా.. ఆ స్టేషన్లలోనూ భారీగా తోపులాటలు చోటుచేసుకున్నాయి. దీనిపై అన్నాడీఎంకే, భాజపా తీవ్ర విమర్శలు గుప్పించాయి. సమన్వయలోపం, తగిన ఏర్పాట్లు లేకపోవడం వల్లే ఈ దుర్ఘటన జరిగిందని అన్నాడీఎంకే చీఫ్ పళనిస్వామి దుయ్యబట్టారు. ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ సహా కీలకనేతలు రాజీనామా చేయాలని ప్రతిపక్ష పార్టీలు డిమాండ్ చేశాయి. ఈ ఈవెంట్‌ను తగినరీతిలో నిర్వహించాం. ఐదుగురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోవడానికి గల కారణాలను విచారిస్తున్నాం. షో సమయంలో అధిక ఉష్ణోగ్రతలు ఉన్నాయి. ప్రజలు ఎక్కువదూరం నడవాల్సి వచ్చింది. ఈ ఘటనను రాజకీయం చేసేందుకే డీఎంకే ప్రభుత్వాన్ని నిందిస్తుంది' అని శరవణన్ స్పందించారు. ఈవిషయమై డీఎంకే ఎంపీ కనిమొళి ఎక్స్ వేదికగా స్పందించారు. ఎయిర్ షో చూసేందుకు వచ్చి రద్దీ, అధిక ఉష్ణోగ్రతల కారణంగా ఐదుగురు మృతి చెందారనే వార్తలు ఎంతగానో కలచివేశాయి. నిర్వహణ సాధ్యం కాని సమూహాలను నివారించాలని ఆమె వ్యాఖ్యానించారు.

# సింగరేణిని అన్నివిధాలా ఆదుకుంటాం

**- ప్రజాభవన్‌లో కార్మికులకు బోనస్ చెక్కులను పంపిణీ చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

**- పాల్గొన్న మంత్రి శ్రీధర్‌బాబు, ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్..**

హైదరాబాద్, (ప్రజా మంటలు):



సింగరేణి కార్మికులకు ఎల్లవేళలా రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ అన్నారు.ఈ మేరకు హైదరాబాద్ లోని మహాత్మ జ్యోతిరావు పూలే ప్రజా భవన్ లో జరిగిన సింగరేణి కార్మికులకు 33 శాతం లాభాల బోనస్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ గౌడ్ తదితరులున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సింగరేణి సంస్థ సాధించిన లాభాలలో కార్మికులకు 33% దసరా సందర్భంగా లాభాల బోనస్ పంపిణీ చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణి కార్మికులకు వెన్నుదన్నుగా ఉంటుందన్నారు. వారికి సమస్యలు పరిష్కరించడంలో ముందున్నదని అన్నారు. అదేవిధంగా గత ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేసిన కాంట్రాక్టు కార్మికుల విషయంలో ఇప్పుడున్న రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించి వారికి లాభాల బోనస్ గా 5, 000 చెక్కులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ విషయంలో గత కొద్ది నెలలుగా సింగరేణి యాజమాన్యంతో చర్చలు జరిపిన అనంతరం కార్మికుల శ్రేయస్సు కోసం పూర్తిస్థాయిలో సహకారం అందించమన్నారు. ఇందుకోసం సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం నాయక్ తో పాటు ఇంధన శాఖ కార్యదర్శి రోనాల్డ్ రోస్ తో పలుమార్లు చర్చలు జరిపినట్లు పేర్కొన్నారు. అనంతరం కార్మికుల శ్రేయస్సు కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అదేవిధంగా అధికారంలోకి వచ్చిన కొద్ది సమయంలోనే రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు కోసం రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తుందన్నారు. తద్వారా స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో సింగరేణి సంస్థ అధికారులతో పాటు రాష్ట్ర మినిమం వేజ్ బోర్డు చైర్మన్ జనక్ ప్రసాద్ తోపాటు కార్మిక నేతలు ఉన్నారు.

## చెరువులకు పూర్వ వైభవం

ఓ యాప్‌ను హైడ్రా తీసుకురానుంది.ఎక్కడ ఆక్రమణలు జరుగుతున్నా యాప్ ద్వారా సమాచారం క్షణాల్లో హైడ్రాకు చేరేలా చర్యలుండునున్నాయి. ఈ యాప్‌లోనే ప్రజలు ఫిర్యాదు చేసే అవకాశం, క్షేత్రస్థాయిలో అధికారుల పరిశీలన, చర్యల నమోదుకు అవకాశముంది ఆక్రమణలకు గురైన చెరువులను పరిరక్షించడమే కాదు.. వాటికి పూర్వవైభవం తీసుకువచ్చే పనిలో హైడ్రా ఆక్రమణలు తొలగించిన చెరువుల్లో డెబ్రీస్‌ను పూర్తి స్థాయిలో తొలగించడం,మొదటి దశగా సున్నం చెరువు, అప్పాచెరువు, ఎర్రకుంట, కూకట్‌పల్లి నల్లచెరువుతో పనులు ప్రారంభించాలని నిర్ణయించారు. ఓఆర్ ఆర్ పరిధిలో ఎన్ని చెరువులున్నాయి, ఎంత మేర ఆక్రమణలకు గురయ్యాయి లెక్కలు తేల్చాలంటూ అధికారులకు సూచించారు. చెరువుల ఎఫ్‌టీఎల్ నిర్ధారణకు శాస్త్రీయ పద్ధతుల అనుసరించే అంశాలపై చర్చించారు. గతంలో నిర్ధారించిన ఎఫ్‌టీఎల్ సరిగా లేని పక్షంలో వాటిని సవరించేందుకు చర్యలు తీసుకోనున్నారు45 ఏళ్ల డేటా ఆధారంగా చెరువుల ఎఫ్‌టీఎల్, మాగ్జిమమ్ వాటర్ స్ప్రెడ్ ఏరియా గుర్తించనున్నారు. ఇందుకు ఎన్ ఆర్ ఎస్ ఏ, స్టేట్ రిమోట్ సెన్సింగ్ అప్లికేషన్ సెంటర్, ఇరిగేషన్ విభాగాల డేటాతో సరిపోల్చి నిర్ణయం తీసుకోనున్నారు.విలేజ్ మ్యాప్స్, భూ వినియోగం సర్వే నంబర్లతో సహా సమచారం ఇచ్చే కాడాస్ట్రల్ మ్యాప్స్ , 45 ఏళ్లలో పూర్తి స్థాయిల చెరువు నీరు విస్తరించిన తీరుపై సమాచారం సేకరించునున్నారు. హిమాయత్ సాగర్‌తో ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ల గుర్తింపు ప్రారంభించి అదే విధానాన్ని అన్ని చెరువుల విషయంలో పాటించేందుకు చర్యలు.చెరువుల ఆక్రమణలపై 2018లో కాగ్ ఇచ్చిన నివేదిక పరిశీలించనున్నారు. ఎక్కడా ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా చెరువులను గుర్తించేందుకు కసరత్తు చేయనున్నారు. చెరువుల పరిరక్షణపై ఇతర రాష్ట్రాల్లో అనుసరిస్తున్న విధానాలపైనా సమీక్షించారు.

# వదంతులు నమ్మొద్దు

**- ఫ్యామిలీ డిజిటల్ కార్డు పొందేందుకు ఎలాంటి దరఖాస్తులు విడుదల చేయలేదు..**

**- పౌరసరఫరాల శాఖ ప్రకటన**

హైదరాబాద్, (ప్రజా మంటలు):

తెలంగాణలో ఫ్యామిలీ డిజిటల్ కార్డు పొందేందుకు పౌరసరఫరాల శాఖ అప్లికేషన్ విడుదల చేసినట్లు సామాజిక మాధ్యమాల్లో సర్క్యులేట్ అవుతున్న వదంతులపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించింది.తెలుగు భాషలో ఫ్యామిలీ డిజిటల్ కార్డు అప్లికేషన్‌ను ఇప్పటివరకు రూపొందించలేదని స్పష్టం చేసింది. ఎలాంటి దరఖాస్తులు స్వీకరించడం లేదని తేల్చి చెప్పింది.ఫ్యామిలీ డిజిటల్ కార్డు కోసం తెలుగులో ఒక అప్లికేషన్ రూపొందించి అందుబాటులోకి తీసుకొచ్చినట్లు సామాజిక మాధ్యమాల్లో ప్రచారం జరగడాన్ని ప్రభుత్వం గమనించింది. గ్రామాల్లో రేషన్ కార్డు లేని కుటుంబాలు ఆ దరఖాస్తు పూర్తి చేసి ఆధార్ సంఖ్య, సభ్యుల జనన ధ్రువీకరణ పత్రాలు, కుటుంబ ఫొటో జత చేసి స్థానిక వీఆర్‌ఓలకు ఇవ్వాలని ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలో కొంత మంది దళారులు లబ్ధిదారులతో దరఖాస్తులు నింపిస్తున్నారు. మండల కేంద్రాల్లో జిరాక్స్ సెంటర్లు, తహసీల్దార్ కార్యాలయాల వద్ద హడావుడి కనిపిస్తోంది. ఈ విషయం ప్రభుత్వం, పౌరసరఫరాల శాఖ దృష్టికి వచ్చింది. ఈ నేపథ్యంలో ఇందుకు సంబంధించి, కుటుంబ డిజిటల్ కార్డుల కోసం దరఖాస్తు చేయడానికి పౌరసరఫరాల శాఖ ఎటువంటి దరఖాస్తు రూపొందించలేదని స్పష్టం చేసింది. ఈ మేరకు పౌరసరఫరాల శాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్ ప్రకటన విడుదల చేశారు. దళారులను నమ్మి మోసపోవద్దని ప్రజలకు సూచించారు.

# వరదనష్టం పనులకు సాయమందించండి

మరమ్మతు పనులకు రూ.11,713.49 కోట్లు సత్వరమే విడుదల చేయాలని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. దిల్లీలో కేంద్ర మంత్రితో సీఎం రేవంత్ రెడ్డి సోమవారం భేటీ అయ్యారు. తెలంగాణలో ఆగస్టు 31 నుంచి నుంచి సెప్టెంబరు 8వ తేదీ వరకు కురిసిన భారీ వర్షాలు రాష్ట్రంపై తీవ్ర ప్రభావం చూపాయని సీఎం తెలిపారు. 37 మంది ప్రాణాలు కోల్పోయారని, లక్షకుపైగా పశువులు, ఇతర మూగ జీవాలు మృతిచెందాయని, 4.15 లక్షల ఎకరాల్లో పంటతో పాటు రోడ్లు, కల్వర్టులు, కాజ్‌వేలు, చెరువులు, కుంటలు, కాలువలు దెబ్బతిన్నాయని కేంద్ర మంత్రి షా దృష్టికి ముఖ్యమంత్రి తీసుకెళ్లారు.మౌలిక వసతుల పునరుద్ధరణ, మరమ్మతు పనులను తాము వెంటనే చేపట్టామని వివరించారు. ఆయా పనులకు రూ.5,438 కోట్లు విడుదల చేయాలని సెప్టెంబరు రెండో తేదీన తాను లేఖ రాసిన విషయాన్ని కేంద్ర మంత్రి అమిత్ షాకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. రాష్ట్రంలో పంట, ఇతర నష్టాలపై కేంద్ర బృందం పర్యటించి మౌలిక వసతుల పునరుద్ధరణ, మరమ్మతులకు రూ.11,713 కోట్ల మేర నష్టం వాటిల్లిందని సెప్టెంబరు 30వ తేదీన నివేదిక సమర్పించిందని సీఎం తెలిపారు. ఆ నిధులు పునరుద్ధరణ, మరమ్మతుల పనులకు ఎంతమాత్రం సరిపోవని ముఖ్యమంత్రి తెలిపారు. వాటిని ఇప్పటి వరకు విడుదల చేయనందున వెంటనే ఆ నిధులు విడుదల చేయాలని కోరారు.2024-25 సంవత్సరానికి సంబంధించి ఎస్‌డీఆర్ఎఫ్ మొదటి, రెండో విడతల కింద రాష్ట్రానికి రూ.416.80 కోట్లను కేంద్రం విడుదల చేసిందని ముఖ్యమంత్రి కేంద్ర మంత్రికి తెలియజేశారు. పునరుద్ధరణ, మరమ్మతు పనులకు విడుదల చేసే నిధులను గతంలో ఎస్‌డీఆర్ఎఫ్ పనులకు సంబంధించిన నిధులు ఉపయోగానికి ముడిపెట్టవద్దని కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. ఎస్‌డీఆర్ఎఫ్‌కు సంబంధించిన నిధులను ఈ ఆర్థిక సంవత్సరంలోనే వ్యయం చేస్తామని కేంద్ర మంత్రి అమిత్ షాకు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

# హైదరాబాద్ సీఎస్ఎంపీని అమృత్ 2.0లో చేర్చండి



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. దిల్లీలో కేంద్ర మంత్రి ఖట్టర్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం కలిశారు. చారిత్రక హైదరాబాద్ నగరంలో పురాతన మురుగుశుద్ధి వ్యవస్థనే ఉందని, అది ప్రస్తుత అవసరాలకు తగినట్లుగా లేదని కేంద్ర మంత్రికి సీఎం వివరించారు. హైదరాబాద్ సమీప పురపాలక సంఘాల్లోనూ సరైన మురుగు నీటి పారుదల వ్యవస్థ లేదని కేంద్ర మంత్రి దృష్టికి ఆయన తీసుకెళ్లారు. హైదరాబాద్‌లో ప్రజల జీవన ప్రమాణాలు ప్రపంచ స్థాయి నగరంలో మాదిరి ఉండాలంటే నగరంతో పాటు సమీప మున్సిపాలిటీల్లో 100 శాతం ద్రవ వ్యర్థాల శుద్ధి చేయాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రి ఖట్టర్‌కు వివరించారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌తో పాటు సమీప 27 పురపాలక సంఘాలతో కలుపుకొని కలిపి 7,444 కి.మీ.మేర రూ.17,212.69 కోట్లతో సీఎస్ఎంపీకి డీపీఆర్ రూపొందించినట్లు ఖట్టర్‌కు సీఎం తెలిపారు. ఆ డీపీఆర్‌ను కేంద్ర మంత్రి ఖట్టర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందజేశారు. సీఎస్ఎంపీని అమృత్ 2.0లో చేర్చి ఆర్థిక సహాయం చేయడం లేదా ప్రత్యేక ప్రాజెక్టుగా గుర్తించి నిధులివ్వాలని కేంద్ర మంత్రిని ముఖ్యమంత్రి కోరారు.హైదరాబాద్ నగరంలో 55 కి.మీ. మేర మూసీ నది ప్రవహిస్తోందని, ఇరువైపులా కలిపి 110 కి.మీ.మేర నగరంలోని మురుగు అంతా మూసీలోనే చేరుతోందని కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఇలా మురుగు మూసీలో చేరకుండా ఉండేందుకు ట్రంక్ సీవర్స్ మెయిన్స్, లార్జ్ సైజ్ బాక్స్ డ్రెయిన్స్, కొత్త సీవరేజీ ట్రీట్‌మెంట్ ప్లాంట్ల నిర్మాణానికి రూ.4 వేల కోట్లతో డీపీఆర్ రూపొందించినట్లు కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి తెలిపారు. ఆ డీపీఆర్‌ను కేంద్ర మంత్రి ఖట్టర్‌కు రేవంత్ రెడ్డి సమర్పించారు. ఆ డీపీఆర్‌ను ఆమోదించడంతో పాటు పనుల అనుమతికి చొరవ చూపాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు.

మెట్రో రైలు రెండో దశకు మద్దతు ఇవ్వండి

హైదరాబాద్ మెట్రో రెండో దశ విస్తరణకు సంబంధించి నాగోల్-శంషాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం (36.8 కి.మీ.), రాయదుర్గం-కోకాపేట నియోపొలిస్ (11.6 కి.మీ.), ఎంజీబీఎస్-చాంద్రాయణగుట్ట (7.5 కి.మీ.), మియాపూర్-పటాన్‌చెరు (13.4 కి.మీ.), ఎల్‌బీ నగర్-హయత్ నగర్ (7.1 కి.మీ.) మొత్తం 76.4 కి.మీ. మేర డీపీఆర్‌లు పూర్తయినట్లు కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలియజేశారు. ఈ కారిడార్ల నిర్మాణానికి రూ.24,269 వ్యయం అవుతుందని అంచనా వేశామని, దీనిని కేంద్రం, తెలంగాణ ప్రభుత్వం 50:50 రేషియోలో జాయింట్ వెంచర్‌గా చేపట్టాలని భావిస్తున్నట్లు సీఎం తెలిపారు.త్వరలోనే ఇందుకు సంబంధించిన డీపీఆర్‌ను సమర్పిస్తామని, అది త్వరగా కార్యరూపం దాల్చేందుకు సహకరించాలని కేంద్ర మంత్రి ఖట్టర్‌ను సీఎం రేవంత్ రెడ్డి కోరారు. ముఖ్యమంత్రి వెంట నల్గొండ, భువనగిరి, పెద్దపల్లి ఎంపీలు రఘువీర్ రెడ్డి, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, జి.వంశీకృష్ణ, దిల్లీలో తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏపీ జితేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు శ్రీనివాసరాజు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శి వి.శేషాద్రి, రాష్ట్ర పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిశోర్, హైదరాబాద్ మెట్రో రైల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి, తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్ ఉన్నారు.

# మాల్దీవులకు అండగా ఉంటాం

**- అధ్యక్షుడు మొహమ్మద్ ముయిజ్జుకు ప్రధాని హామీ**

**- ఇరు దేశాల మధ్య ఉన్నతస్థాయి భేటీలో పలు చర్చలు**

న్యూఢిల్లీ, (ప్రజా మంటలు):

మాల్దీవులకు గతంలో మాదిరే భారత్ అండ ఉంటుందని ప్రధాని మోడీ స్పష్టం చేశారు. అన్ని రంగాల్లో అండగా ఉంటామని అన్నారు. భారత ప్రధాని నరేంద్రమోదీ , మాల్దీవుల అధ్యక్షుడు మొహమ్మద్ ముయిజ్జు మధ్య సోమవారం ద్వైపాక్షిక చర్చలు జరిగాయి. భేటీ అనంతరం ఇద్దరు నేతలు సంయుక్త ప్రకటన చేశారు. ఈసందర్భంగా మాల్దీవులతో భారత్‌కున్న చిరకాల స్నేహం గురించి మోదీ గుర్తు చేశారు. ద్వీప దేశానికి కష్టమొస్తే.. ఆదుకునే విషయంలో ముందుండే తొలి దేశం భారత్ అని పేర్కొన్నారు. దానిని నిర్ధరించేలా కొవిడ్ వ్యాక్సిన్ల సరఫరా, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు సహాయం చేయడం గురించి ప్రస్తావించారు. మాల్దీవుల్లో రూపే కార్డుతో పేమెంట్ సేవలు ప్రారంభించి, తొలి లావాదేవీని మోదీ, ముయిజ్జు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వీక్షించారు. ముందుగా ముయిజ్జు, మాల్దీవుల ప్రతినిధి బృందానికి నా ఆహ్వానం. మన బంధం శతాబ్దాల నాటిది. భారత్.. మాల్దీవులకు అతి దగ్గరి పొరుగు దేశం, సన్నిహిత మిత్ర దేశం. మా నైబర్‌హుడ్ పాలసీ, సాగర్ విజన్‌లో మాల్దీవులది కీలక స్థానం. ఈ దేశం కోసం స్పందించే దేశాల్లో భారత్ ఎల్లప్పుడూ ముందుంటుంది. ఒక పొరుగు దేశంగా ఎల్లప్పుడూ మా బాధ్యతలు పూర్తిగా నిర్వహించాం. మన సహకారానికి వ్యూహాత్మక దిశానిర్దేశర చేసేలా అడుగులు వేస్తున్నాం. మాల్దీవుల ప్రజల ప్రాధాన్యాలకు మేం ఎంతో విలువిస్తాం. ఈ క్రమంలోనే ట్రెజరీ బిల్లుల విషయంలో ఉపశమనం కల్పించాం. మీ అవసరాలకు అనుగుణంగా.. 400 మిలియన్ల డాలర్ల, 3 వేల కోట్ల రూపాయల కరెన్సీ స్వాప్ అగ్రిమెంట్‌పై సంతకం చేశాం అని మోదీ వెల్లడించారు. అలాగే ఒక ఎయిర్ పోర్టు ప్రారంభించామని, 700 హౌసింగ్ యూనిట్స్‌ను నిర్మించి ఇచ్చామని చెప్పారు. పోర్టు నిర్మాణానికి మద్దతు ఇవ్వాలనే ప్రణాళికలు ఉన్నాయని చెప్పారు. అడ్డు, బెంగళూరులో దౌత్య కార్యాలయాల ఏర్పాటుపై ఈ ఇద్దరు నేతలు చర్చించారు. ఈసందర్భంగా ముయిజ్జు మాట్లాడుతూ.. తమ దేశంలో పెట్టబడులు పెంచేందుకు భారత్‌తో స్వేచ్ఛావాణిజ్య ఒప్పందం కోసం ఎదురుచూస్తున్నామని తెలిపారు. తమ టూరిజం



మార్కెట్‌కు భారత్ అతిపెద్ద సోర్స్ వెల్లడించిన ఆయన.. భవిష్యత్తులో టూరిస్టుల సంఖ్య పెరుగుతుందనే ఆశాభావం వ్యక్తంచేశారు. వీరిద్దరూ దిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో భేటీ అయ్యారు.

# చేపల వ్యర్థాలతో సేంద్రియ ఎరువుల తయారీ

- 'తెలంగాణ ఫిషరీస్ ఫెడరేషన్' మాజీ చైర్మన్ పిట్టల రవీందర్ ఆవిష్కరణ
- విజయవంతమైన 'మహిళ మత్స్య సొసైటీ' ప్రయోగం
- 'ప్రకృతి పర్యావరణ సంస్థ' సారథ్యంలో నిర్వహణ



వరంగల్, అక్టోబర్ 07 (ప్రజా మంటలు) :
ప్రపంచవ్యాప్తంగా పర్యావరణ పరిరక్షణకు పెనుముప్పుగా పరిణమించిన చేపల వ్యర్థాలను ఉపయోగించి సేంద్రీయ ఎరువులను తయారు చేసే వినూత్న ప్రక్రియ విజయవంతం అయింది. హైదరాబాద్ కేంద్రంగా నిర్వహిస్తున్న "ప్రకృతి పర్యావరణ సంస్థ" ఆధ్వర్యంలో, వరంగల్లు జిల్లాలోని 'గొర్రెకుంట మహిళ మత్స్యకార సహకార సంఘం' ప్రయోగాత్మకంగా చేపట్టిన చేపల వ్యర్థాలనుండి సేంద్రీయ ఎరువులు మరియు పురుగుల మందులు తయారీ ప్రక్రియకు సంబంధించిన ఫలితాలను సోమవారం నాడు సంస్థ ప్రతినిధులు ఇక్కడ ఆవిష్కరించారు. 'తెలంగాణ ఫిషరీస్ ఫెడరేషన్' మాజీ చైర్మన్ పిట్టల రవీందర్ ఈ ఆవిష్కరణ కార్యక్రమానికి నేతృత్వం వహించారు. చేపల వ్యర్థాలతో సేంద్రీయ ఎరువులు , పురుగుల మందులు మరియు పౌష్టికాహార పౌడర్ ను ఉత్పత్తి చేసే ప్రయోగాన్ని ఒక ప్రాథమిక మహిళ మత్స్య సహకార సంఘం నిర్వహించడం దేశంలో ఇదే ప్రథమం. చేపల వ్యర్థాలను ఉపయోగించి సేంద్రియ ఎరువులను తయారు చేసే ఈ ప్రయోగాత్మక ప్రక్రియకు సంబంధించిన ఫలితాలను వెల్లడించే ప్రత్యేక కార్యక్రమం వరంగల్ మహానగర పరిధిలోని గొర్రెకుంట గ్రామంలో సోమవారం నాడు 'ప్రకృతి పర్యావరణ సంస్థ' నిర్వహించింది. సంస్థ అధ్యక్షులు పి. మాధవరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా మత్స్య సహకార సంఘం చీఫ్ ప్రమోటర్ చొప్పరి సోమయ్య, జిల్లా మత్స్యశాఖ అధికారి నాగమణి, ప్రాథమిక మత్స్య సహకార సంఘాల ప్రతినిధులు, గొర్రెకుంట మహిళా మత్స్య సహకార సంఘం అధ్యక్షురాలు కందుల కళావతి, గొర్రెగుంట ప్రాథమిక మత్స్య సహకార సంఘం అధ్యక్షులు కందుల అశోక్, తదితరులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర 'ఫిషరీస్ ఫెడరేషన్' మాజీ చైర్మన్ మరియు 'తెలంగాణ ఫిషరీస్ సొసైటీ' వ్యవస్థాపక అధ్యక్షులు పిట్టల రవీందర్ మాట్లాడుతూ ... చేపల వర్థాలతో సేంద్రియ ఎరువులను తయారు చేసే వినూత్న ప్రక్రియకు వాణిజ్యపరంగా శ్రీకారం చుట్టిన గొర్రెకుంట 'మహిళా మత్స్య సహకార సంఘం' భారతదేశ మత్స్యరంగ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని కొనియాడారు. గొర్రెగుంట మహిళా మత్స్య సహకార సంఘం నిర్వహించిన ఈ ప్రయోగాత్మక ప్రయత్నం సఫలం అయిందని, ఎంతో పట్టుదలతో కృషితో ఈ విజయాన్ని సాధించిన మహిళా మత్స్య సహకార సంఘం సభ్యులందరూ దేశంలోని మత్స్యకారులు అందరికీ ఆదర్శంగా నిలుస్తారని అన్నారు. మనదేశంలో ఇంతవరకు చేపల వ్యర్థాలను పునరుత్పత్తిలో భాగస్వామ్యం చేయడానికి సంబంధించిన ప్రయత్నాలు పెద్దగా జరగలేదని, ఫలితంగా చేపలను ఆహారంగా తయారుచేసే ప్రక్రియలో భాగంగా వెలువడే చేపల వ్యర్థాలన్నీ కాలుష్య కారకాలుగా పరిణమించి పర్యావరణానికి ఎంతో కీడును కలుగజేస్తున్నాయని, ఈ వ్యర్థాలను ఉపయోగించి సేంద్రీయ పద్ధతిలో ఎరువులను పురుగుల మందులను పౌష్టికాహార పౌడర్ తో పాటుగా కంపోస్టును కూడా తయారు చేసే ప్రయోగాలన్నీ గొర్రెగుంట మహిళ మత్స్య సహకార సంఘం ఏకకాలంలో విజయవంతంగా నిర్వహించడం ఎంతో ప్రశంసనీయమని పిట్టల రవీందర్ అభినందించారు.

తెలంగాణ మత్స్యరంగంలో కేవలం సాంప్రదాయ చేపల పెంపకం విధానం మీదనే ఆధారపడిన ఇక్కడి మత్స్యకారులు ఆర్థికంగా ఎలాంటి పురోగతిని సాధించలేకపోతున్నారని ప్రపంచవ్యాప్తంగా అందుబాటులోకి వస్తున్న ఆధునిక ఆక్వా కల్చర్ విధానాలను అందిపుచ్చుకోలేకపోవడమే ఇందుకు ప్రధాన కారణమని విసరీస్ ఫెడరేషన్ మాజీ చైర్మన్ పిట్టల రవీందర్ అభిప్రాయపడ్డారు. మత్స్యరంగంలో ముఖ్యంగా చేపల పెంపకంలోనూ, విలువల జోడింపులోనూ వస్తున్న ఆధునిక విధానాలను ఆచరించడం ద్వారా తెలంగాణ మత్స్యకారులు లక్షాధికారులు కావడానికి పూర్తి అవకాశాలు ఉన్నాయని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా గడిచిన నాలుగు సంవత్సరాలుగా దేశవ్యాప్తంగా అమలు జరుపుతున్న "ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం" ద్వారా అందుబాటులో ఉన్న సబ్సిడీ పథకాలను అందిపుచ్చుకోవడంలో ఇతర రాష్ట్రాల కంటే తెలంగాణ పూర్తిగా వెనుకబడిపోయిందని ఎందుకు రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య విధానాలే ప్రధాన కారణమని ఆయన అభిప్రాయపడ్డారు.

అందువల్లనే 'ప్రకృతి పర్యావరణ సంస్థ' లాంటి స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి మత్స్య సహకార సంఘాలను ఆర్థికంగా అభివృద్ధి పరిచేందుకు ఎంతో కృషి చేస్తున్నాయని పిట్టల రవీందర్ కొనియాడారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా అవతరించి పది సంవత్సరాలు గడిచినప్పటికీ మన రాష్ట్రానికి ఒక ప్రత్యేకమైన మత్స్య పారిశ్రామిక విధానం రూపొందించుకోలేదని, ఇతర రాష్ట్రాలలో నిర్వహిస్తున్నట్లుగా కనీసం "మత్స్య అభివృద్ధి సంస్థ" ను కూడా ఇంతవరకు ఏర్పాటు చేసుకోలేకపోయామని, జిల్లా మత్స్య సహకార సంఘాలకు పూర్తిస్థాయి ఎన్నికలు నిర్వహించుకోలేకపోవడం వల్ల రాష్ట్రస్థాయిలో ఫిషరీస్ ఫెడరేషన్కు ఒక పూర్తిస్థాయి పాలకమండలిని కూడా నియమించుకోలేకపోయామని పిట్టల రవీందర్ తన ఆవేదనను వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో సుమారు ఏడున్నర లక్షల హెక్టార్ల నీటి విస్తీర్ణం చేపల పెంపకానికి అనుకూలంగా ఉందని, ఈ వనరులను సక్రమంగా వినియోగించుకుంటే కనీసం అదనంగా మరో లక్ష మంది యువతీ యువకులకు ఉపాధి అవకాశాలను కల్పించేందుకు తెలంగాణ అచ్చరంగంలో అవకాశాలు ఉన్నాయని ఆయన అన్నారు. ఈ దిశలో 'ప్రకృతి పర్యావరణ సంస్థ' ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినూత్న కార్యక్రమాల నుండి స్ఫూర్తిని పొందాలని పిట్టల రవీందర్ ఈ సందర్భంగా సూచించారు. ప్రకృతి పర్యావరణ సంస్థ జిల్లా సమన్వయకర్త పెరిక వినోద్ ఈ సమావేశానికి స్వాగతం పలికి వందన సమర్పణ నిర్వహించారు.



## మేదరి సంఘం దేవి నవరాత్రి ఉత్సవాలు

జగిత్యాల అక్టోబర్ 07 (ప్రజా మంటలు) :
జగిత్యాల పట్టణ మేదరి సంఘం ఆధ్వర్యంలో దేవీ నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాలలో భాగంగా సోమవారం స్థ స్థానిక నల్ల పోచమ్మ అమ్మవారిని కరెన్సీ నోట్లతో అందంగా అలంకరించారు. అధిక సంఖ్యలో భక్త జనులు పాల్గొన్నారు. కార్యక్రమానికి మేదరి సంఘం నాయకులు చింత రమేష్ పిల్లి కిషన్ కనికర భీమయ్య చింత భీమయ్య తదితరులు పాల్గొన్నారు

## జయ దుర్గా సేవా సమితి ఆధ్వర్యంలో హెూమం,మహా అన్న ప్రసాదం

కొడిమ్యాల: అక్టోబరు 07( ప్రజా మంటలు) :
జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని జయ దుర్గా సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా నవరాత్రి ఉత్సవాలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా ఐదవ రోజు మహా చండీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. దుర్గాదేవి మండపం దగ్గర హెూమం నిర్వహించారు. అనంతరం మహా అన్న ప్రసాదం చేశారు. ఈ కార్యక్రమం లో గ్రామ ప్రముఖులు,జయ దుర్గా సేవా సమితి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



## వైద్యశాస్త్రంలో విక్టర్ ఆంబ్రోస్, గ్యారీ రవ్‌కున్‌కు నోబెల్ పురస్కారం

స్టాక్‌హోం (ప్రజా మంటలు) :
వైద్యశాస్త్రంలో విశేష కృషి చేసినందుకుగాను విక్టర్ ఆంబ్రోస్, గ్యారీ రవ్‌కున్‌లకు ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్ఠాత్మక నోబెల్ పురస్కారం వరించింది. మైక్రో ఆర్ఎన్ఏ, పోస్ట్ ట్రాన్స్క్రిప్షనల్ జీన్ రెగ్యులేషన్‌లో దాని పాత్రను కనుగొన్నందుకు గుర్తింపుగా పురస్కారం లభించింది. స్వీడన్‌లోని స్టాక్‌హోంలో ఉన్న కరోలిన్‌స్కా ఇన్‌స్టిట్యూట్‌లోని నోబెల్ బృందం ఈ పురస్కారాలను ప్రకటించింది. వీరిద్దరూ అమెరికాకు చెందినవారే కావడం విశేషం. కొవిడ్-19 వ్యాక్సిన్‌ను అభివృద్ధి చేసినందుకుగాను హంగేరి అమెరికన్ కాటలిన్ కరికో అమెరికాకు చెందిన డ్రూ వెయిస్‌మన్ (ఆతీవలి చివతిబబఎజీని)లకు గతేడాది వైద్యశాస్త్రంలో నోబెల్ వచ్చింది. వైద్యశాస్త్రంలో మొత్తంగా ఇప్పటివరకు నోబెల్ బహుమతిని 114 సార్లు ప్రకటించగా.. 227 మంది అందుకున్నారు. ఇందులో కేవలం 13 మంది మహిళలు మాత్రమే ఉన్నారు. వైద్య విభాగంతో మొదలైన నోబెల్ పురస్కారాల ప్రదానం అక్టోబర్ 14 వరకు కొనసాగనుంది. మంగళవారం భౌతికశాస్త్రం, బుధవారం రసాయనశాస్త్రం, గురువారం సాహిత్య విభాగాల్లో విజేతలను ప్రకటిస్తారు. శుక్రవారం రోజున నోబెల్ శాంతి బహుమతి అక్టోబర్ 14న అర్థశాస్త్రంలో నోబెల్ గ్రహీతల పేర్లను వెల్లడిస్తారు. స్వీడన్‌కు చెందిన శాస్త్రవేత్త, ఇంజినీర్, వ్యాపారవేత్తగా పేరుగాంచిన ఆల్‌ఫ్రెడ్ నోబెల్ పేరు మీదుగా ప్రపంచంలో వివిధ రంగాల్లో విశేష సేవలందించినవారికి ఈ అవార్డును ప్రదానం చేస్తోన్న సంగతి తెలిసిందే. 1896లో ఆల్‌ఫ్రెడ్ నోబెల్ మరణించగా.. 1901 నుంచి ఆయన ట్రస్ట్ ద్వారా ఈ అవార్డులను ఏటా ప్రదానం చేస్తున్నారు. అవార్డు గ్రహీతలకు 11 లక్షల స్వీడిష్ క్రోనర్ (10 లక్షల డాలర్లు) నగదు అందుతుంది. వీటిని డిసెంబర్ 10న అవార్డు గ్రహీతలకు అందజేస్తారు.

## పేదల జోలికి వస్తే ఊరుకోం

- ఎఫ్‌టీఎల్‌లో ఉన్న సచివాలయాన్ని కూల్చేస్తారా!
- హైడ్రా కూల్చివేతలపై అసద్ ఆగ్రహం



నిజామాబాద్ (ప్రజా మంటలు) :
హైడ్రా కూల్చివేతలపై ఎంఐఎం చీఫ్, ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ మరోసారి ప్రభుత్వంపై ప్రశ్నల వర్షం కురిపించారు. కొన్ని ప్రభుత్వ భవనాలను ఎఫ్‌టీఎల్‌లో కట్టారు.. వాటిని కూల్చేస్తారా అని ప్రశ్నించారు. నెక్లెస్ రోడ్డు కూడా ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉంది తొలగిస్తారా అన్నారు. జీహెచ్ఎంసీ ఆఫీస్, సెక్రటేరియట్, ప్రముఖుల ఘాట్‌లు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్నాయి. వాటిని కూడా కూల్చేస్తారా అంటూ ఫైర్ అయ్యారు. ఎవ్వరు అడ్డొచ్చిన మూసీ సుందరీకరణ ఆగదంటూ సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేయడం సర్వత్రా చర్చనీయాంశం అయింది. నిజామాబాద్ నగరంలోని ఖిల్లారోడ్‌లో నిర్వహించిన సభలో అసదుద్దీన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కబ్జాల తొలగింపులో పేదలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. కాంగ్రెస్ హామీల్లో పేదల సంక్షేమం ఉందని మర్చిపోవద్దని చెప్పారు. సెక్రటేరియట్‌తో పాటు బాపు ఘాట్ ఇలా మరెన్నో ప్రముఖ కట్టడాలు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్నాయన్నారు. రాష్ట్ర పరిపాలన విభాగం ఎఫ్‌టీఎల్‌లో ఉన్నప్పుడు లేని ఇబ్బంది పేదల ఇండ్లు ఉంటే ఇబ్బంది ఏమిటని అని ప్రశ్నించారు. అభివృద్ధికి తాము మద్దతు ఇస్తామని, కానీ పేదలు ఇబ్బందులు పెట్టొద్దని సూచించారు. ప్రధాని మోడీ పాలనలో ముస్లిం మైనార్టీలు అనేక ఇబ్బందులు పడుతున్నారని మండిపడ్డారు. ఆయన ప్రసంగాలు వినే ఉద్దేశం లేకనే తాను పార్లమెంటుకు వెళ్లలేదని చెప్పారు. గుజరాత్, కర్ణాటక, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్‌లో ఒక్క ముస్లిం ఎంపీ లేరని గుర్తుచేశారు. బీజేపీ ప్రభుత్వం ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భగవత్ కనుసన్నల్లో నడుస్తుందని అన్నారు. ముస్లింలకు వ్యతిరేకంగా ట్రిబుల్ తలాక్, సీఏఏ లాంటి చట్టాలు తెచ్చారని విమర్శించారు. వక్ఫ్ బోర్డు విషయంలో బీజేపీ అసత్య ప్రచారాలు చేస్తుందన్నారు. మహారాష్ట్ర, కశ్మీర్, హర్యానాలో ఆ పార్టీ ఓటమి ఖాయమన్నారు.

## భారత్ చైనా సరిహద్దులో డ్రోన్ల కలకలం.. - డ్రాగన్ పనేనా!

శిమ్లా (ప్రజా మంటలు) :
హిమాచల్‌లోని భారత్-చైనా సరిహద్దులో డ్రోన్లు కలకలం రేపాయి. రాష్ట్రంలోని కిన్నూర్ జిల్లాలో ఇటీవల కనిపించిన డ్రోన్లు చైనాకు చెందినవిగా ప్రభుత్వం భావిస్తోంది. నిఘా, గూఢచర్యం కోసమే చైనా వీటిని ఉపయోగిస్తున్నట్లు ఆ రాష్ట్ర మంత్రి జగత్‌సింగ్ నేగీ అనుమానం వ్యక్తం చేశారు. సరిహద్దు వెంబడి ఉన్న షిప్కీ లా, రిషి డోగ్రీ గ్రామాల్లో డ్రోన్ల కదలికలు ఇటీవల ఎక్కువైనట్లు మంత్రి జగత్‌సింగ్ పేర్కొన్నారు. గత వారం రోజులుగా ఇటువంటి డ్రోన్లు గుర్తించామని స్థానికులు తన దృష్టికి తీసుకొచ్చినట్లు చెప్పారు. వాస్తవాధీన రేఖ (ఒంఅ) వెంట రోడ్డు నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని, ఈ క్రమంలో నిఘా, గూఢచర్యాన్ని తోసిపుచ్చలేమన్నారు. వీటి కదలికలను పోలీసులతో పాటు సైన్యం కూడా గుర్తించిందన్నారు. కిన్నూర్ జిల్లాలోని రెండు గ్రామాలు కలిసి చైనాతో దాదాపు 240 కి.మీ సరిహద్దును కలిగి ఉన్నాయి. ఈ ప్రాంతంలోనే తొమ్మిది అత్యంత ఎత్తైన పర్వతాలు ఉన్నాయి. భారత గగనతలంలో చైనా డ్రోన్లు ఉల్లంఘనలకు పాల్పడుతున్నాయని, దీనిపై కేంద్రం చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మంత్రి పేర్కొన్నారు. ఇదిలాఉంటే, ఇదే జిలాల్లో ఉన్న 55 సరిహద్దు గ్రామాలను 'వైబ్రెంట్ విలేజ్ ప్రోగ్రామ్'లో చేర్చిన కేంద్ర ప్రభుత్వం.. మౌలిక వసతులతో సహా అన్నివిధాలా అభివృద్ధి చేసేందుకు ప్రయత్నిస్తోంది. మరోవైపు, పొరుగు దేశాలపై నిఘా వేయడానికి చైనా ప్రత్యేక బెలూన్లను వినియోగిస్తుందన్న వాదన ఉంది. ఇటువంటి బెలూన్లను కూల్చివేసే అంశంపై భారత వాయుసేన ఇటీవల తీవ్రంగా సాధన చేసినట్లు సమాచారం. దాదాపు 15 కిలోమీటర్ల ఎత్తులో ప్రయాణిస్తున్న వస్తువును కూల్చడంపై కొన్ని నెలల క్రితం తూర్పు ఎయిర్ కమాండ్‌లో శిక్షణ జరిగినట్లు జాతీయ మీడియాలో కథనాలు వచ్చాయి.

## ఆప్ మరో ఎంపీ నివాసంలో ఈడీ సోదాలు

గురుగ్రామ్ (ప్రజా మంటలు) :
ఆమ్ ఆద్మీ పార్టీ రాజ్యసభ ఎంపీ సంజీవ్ అరోథా నివాసంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు సోదాలు చేపట్టారు. భూ అక్రమాల వ్యవహారానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో భాగంగా ఈ తనిఖీలు జరుగుతున్నట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. పంజాబ్‌లోని లూధియానాలో గల ఎంపీ నివాసం, కార్యాలయంతో పాటు ఇతర వ్యక్తుల ఇళ్లల్లోనూ ఈడీ అధికారులు సోమవారం ఉదయం నుంచి తనిఖీలు చేస్తున్నారు. ఈ పరిణామాలపై ఎంపీ సంజీవ్ ఎక్స్ వేదికగా స్పందించారు. "ఈ సోదాలకు గల కారణమేంటో నాకు తెలియదు. కానీ చట్టాన్ని అనుసరించే పౌరుడిగా దర్యాప్తు సంస్థలకు పూర్తిగా సహకరిస్తాను" అని పేర్కొన్నారు. అటు ఆమ్‌ఆద్మీ పార్టీ సీనియర్ నేత, దిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి మనీశ్ సిసోదియా మాట్లాడుతూ కేంద్రంపై ధ్వజమెత్తారు. "మా పార్టీని విచ్ఛిన్నం చేసేందుకే ఇలాంటి దాడులు చేస్తున్నారు. కానీ, ఆప్ నేతలను ఎవరూ ఆపలేరు.. కొనలేరు.. భయపెట్టలేరు" అని భాజపాను పరోక్షంగా దుయ్యబట్టారు. ఇప్పటికే దిల్లీ మద్యం విధానానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, మాజీ ఉప ముఖ్యమంత్రి మనీశ్ సిసోదియా సహా ఇప్పటికే పలువురు ఆప్ నేతలు ఈడీ, సీబీఐ విచారణలను ఎదుర్కొన్న సంగతి తెలిసిందే. ఈ కేసులో ప్రస్తుతం వీరిద్దరూ బెయిల్‌పై విడుదలయ్యారు.





## కాటమయ్య రక్షణ కవచం శిక్షణ కార్యక్రమం

ఇల్లందకుంట అక్టోబర్ 07 (ప్రజా మంటలు) :
ఇల్లందకుంట మండలం లో ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో రక్షణ మొకుల శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల లో ని అన్ని గ్రామాల గౌడ కులస్తులు అధికంగా పాల్గొన్నారు. వారి యొక్క ఆదార్ కార్డులు సోసైటి ఐడి కార్డులు తీసుకువచ్చి శిక్షణ కార్యక్రమం లో పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ అధికారులు మరియు శిక్షణ బృందానికి గౌడ కులస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## అభివృద్ధి కాంగ్రెస్ ది.. ఫోటోలు బీఆర్ఎస్ వి..

### డివిజన్ కాంగ్రెస్ నాయకుల విమర్శ



సికింద్రాబాద్, అక్టోబర్ 07 ( ప్రజామంటలు) :
బన్సీలాల్ పేట డివిజన్ గొల్ల కొమురయ్య కాలనీలో మురుగు నీటి నిల్వ సమస్యను కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరిస్తే బీఆర్ఎస్ నాయకులు ఫోటోలకు పోజులిచ్చి, తామే చేశామని చెప్పుకోవడం విడ్డూరంగా ఉందని డివిజన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ఐత చిరంజీవి, టీపీసీసీ ప్రచార కమిటీ కో ఆర్డినేటర్ డా.శివకుమార్ లాల్ పేర్కొన్నారు. వారు సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ..స్థానిక బీఆర్ఎస్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస యాదవ్ తాను పనులు చేయడం కన్నా ఫోటో రాజకీయాలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి, ప్రోత్సహించడం ఏమిటని వారు ప్రశ్నించారు. సనత్ నగర్ కాంగ్రెస్ ఇంచార్జీ డా.కోట నీలిమ ఆధ్వర్యంలో ఇక్కడి మురుగు నీటి నిల్వ సమస్యను పరిష్కరించడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సమస్యల పరిష్కారానికి పెద్ద పీఠ వేస్తుందన్నారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు జీఎల్.రమేశ్, పాండుగౌడ్, పార్థీ మహేశ్, డి.శ్రీనివాస్, ఖలీమ్, మునీర్, అభిషేక్ పాల్ పాల్గొన్నారు.

# స్కందమాతగా అమ్మవారి దర్శనం..



రామ కిష్టయ్య సంగన భట్ల
9440595494

ధర్మపురి క్షేత్రస్థ శ్రీ రామలింగేశ్వర ఆలయంలో నిర్వహిస్తున్న శరన్నవరాత్రి ఉత్సవ వేడుకలలో భాగంగా పంచమ దినాన సోమ వారం శ్రీ శారదామాత స్కందమాత రూపధారిణియై ప్రత్యేక పూజలు అందుకున్నది. దుర్గామాత పంచమ స్వరూపం స్కందమాతగా ప్రసిద్ధి గాంచింది. స్కంద భగవానుడు కుమార, కార్తికేయ నామాలతో వ్యవహరింప బడతాడు. దేవాసుర సంగ్రామంలో ఈయన దేవ సేనాధిపతిగా నిలిచాడు. మయూర వాహనుడైన స్కంద భగవానుడు పురాణాలలో శక్తి ధరుడనీ, కుమారుడనీ పిలవ బడతాడు. స్కంద దేవుని జనని కావడం వల్లనే దుర్గామాత పంచమ స్వరూపం స్కంద మాతగా ఖ్యాతి నంది, ఉపాసించ బడుతుంది. ఈ నాడు పంచమ దినాన సాధకుని మనస్సు 'విశుద్ధ చక్రం'లో లయమై ఉంటుంది. స్కందదేవుడు బాల రూపంలో తల్లి ఒడిలో ఆసీనుడై ఉంటాడు. స్కందమాతృ స్వరూపిణికి చతుర్భు జాలుండి, ఈమె దక్షిణంగా ఉన్న పైకి లేచిన చేతిలో స్కంద బాలుడిని ఒడిలో కూర్చో బెట్టుకుని, ఎత్తుకుని ఉంటుంది. పైన ఉన్న కింది చేయి వర ముద్రలో ఉంటుంది. రెండు చేతుల్లో పద్మాలు, సంపూర్ణంగా శుభ్రవర్ణంలో రాజిల్లే తల్లి కమాలాసనంపై విరాజమానమై ఉంటుంది. అందుకే పద్మాసనా దేవి యని పిలువ బడుతుంది. నవరాత్రులలో పంచమ దినానికి ప్రత్యేకత ఉంది. పంచమిన సాధకుని విశుద్ధ మనస్సు చక్రంలో లయమై ఉండి, మనసు విశుద్ధ చైతన్యం వైపు పురోగ మిస్తూ ఉంటుంది సాధకుని మనస్సు సమస్త, సాంసారిక లౌకిక మాయిక బంధనాల స్కంద మాతృ రూపంలో పరి పూర్ణమై ఉంటాయి. స్కందమాత ఉపాసన వల్ల సాధకుని కోరికెల్లా తీరుతాయి. పరమ శాంతి, సుఖా అనుభవం కలిగి, మోక్ష ద్వారాలు తెరుచు కుంటాయి.

స్కంద మాతృమూర్తికి ప్రత్యేక పూజలు

సోమ వారం శారదా దేవి మందిరాన వేద పండితులు, ఋత్వికులచే మహా సంకల్పము, పృధ్వీ, కలశ, గణపతి పూజ, స్వస్తిః పుణ్యాహ వాచనము, ఋత్విక్ వరణం, అఖండ దీప స్థాపన, నవగ్రహ, వాస్తు, క్షేత్ర పాలక, యోగిని, అంకురా రోపణ, మాతృక, సర్వతోభద్ర మండల పూజలతో ప్రధాన కలశ స్థాపనలు జరిగినవి. ఇందులో భాగంగా సప్తశతీ పారాయణము, అమ్మ వారికి 'చతుషష్టి పూజ, శ్రీ చక్రమునకు కుంకుమార్చన, హారతి, మంత్రపుష్పము, తీర్థప్రసాద వితరణలు జరిగినవి.



కన్యకా సువాసిని పూజలు జరిగినవి. ఈ రోజు అమ్మ వారు "స్కందమాత రూపములలో పసుపు రంగు చీరలో మల్లెపూలు, బిల్వపత్రి దండలు దరించి భక్తులకు దర్శనం ఇచ్చినది.

దేవస్థానం ఇఓ శ్రీనివాస్ మార్గదర్శకత్వంలో, వేదపారాయణ దారులు



బొజ్జ రమేష్ శర్మ, సిహెచ్. ముత్యాల శర్మ, పాలెపు ప్రవీణ్ శర్మ, ఉపప్రధాన అర్చకులు నేరళ్ళ శ్రీనివాసా చార్యులు, ముఖ్య అర్చకులు నంబి శ్రీనివాసాచార్యులు, అర్చకులు ద్యావళ్ళ విశ్వనాథ శర్మ, బొజ్జ సంతోష్ కుమార్, బొజ్జ సంపత్ కుమార్, బొజ్జ రాజగోపాల్ శర్మ, ఋత్వికులు నంబి అరుణ్ కుమార్, పాలెపు సందీప్ శర్మ, ద్యావళ్ళ సాయి, అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

సాయంత్రము 6.00 గం.లకు శ్రీ వేంకటేశ్వరస్వామి వార్ల ఊరేగింపు సేవ " నంది వాహనం"పై పుర వీధుల గుండా నిర్వహించారు. అలాగే శ్రీనర్మదేశ్వర మందిరంలో ప్రతిష్ఠిత దుర్గామాతకు వేదవిదులు ఆధ్వర్యంలో, చండీ పారాయణం, చతుషష్టి పూజలు నిర్వహించగా, అశేష భక్తజనం పాల్గొన్నారు. టిటిడి కల్యాణ మండపంలో పూజలు గావించారు. దుర్గ గాయత్రి దేవాలయం, తిమ్మాపూర్ లో ప్రతిష్ఠిత దుర్గాదేవికి ప్రత్యేక పూజలు గావించారు.

# తంగేడు పూల బతుకమ్మ

పచ్చని చీర కట్టుకుని
పసుపు మొకాన రాసుకుని
ఎర్రని కుంకుమ నేలలో
ఒయ్యారంగా ఉన్నావు
కాళ్లకు అందెలు లేకున్నా
కాళ్లు మూగవోలేదు
కళ్లతో నిన్నే చూస్తున్నా
కాలం ఆగలేదు
గాలి ఏపాటలు నీ చెవిలో వేసెనో
గాలి నీతో ఏమి గుసగుసలాడెనో
సిగ్గుల బుగ్గల చిరునవ్వుతో
నడుము వంచి నాట్యం చేశావు
తుమ్మెదలు నీతో ముచ్చటిస్తుంటే
నాకు అసూయ కలిగింది
సూర్యుని వేడిమికి మొకం
కమిలిపోతుందనీ
నా హృదయం కరిగింది
నిన్ను చూసిన ఆ రూపం
గుండెలోన దాచుకుంటాను
మధుర జ్ఞాపకాలలో స్మరించి
నీతో ముచ్చటించుతాను
బతుకమ్మ పండుగకు నిన్ను
చూసినప్పుడు
బతుకమ్మలో నీవు నిలుచున్నప్పుడు
స్త్రీలు నీతో ఆడుతారు
నీ పాటలను పాడుతారు
తంగేడు పేరుతో తన్మయం చేస్తుంటే
పసుపు ఆరబోసిన మొకం చూస్తుంటే
తెలంగాణ పల్లె వెలుగు కాంతవు
తెలంగాణ ఇంటికి నిండు ముత్తైదువవు
తంగేడు పూలతో బతుకమ్మ
అయినావు
తెలంగాణ రాష్ట్ర పువ్వువైనావు
తెలంగాణ ప్రజల ఆటపాటైనావు
తెలంగాణ బతుకుల్లో వెలుగువైనావు

- డా. వాసరవేణి పర్శరాములు,
సింగారం,జిల్లా: రాజన్న సిరిసిల్ల.
9492193437

# తిరుమలలో వైభవంగా బ్రహ్మోత్సవాలు

**కల్పవృక్ష వాహన సేవలో దర్శనమిచ్చిన శ్రీవారు**

**మాడవీధుల్లో ఆకట్టుకున్న కళాబృందాల ప్రదర్శనలు**

**నేటి గరుడోత్సవానికి భారీగా ఏర్పాట్లు చేసిన టిడిడి**

తిరుమల,అక్టోబర్7 (ప్రజామంటలు): కలియుగదైవం తిరుమల శ్రీ వేంకటేశ్వర శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా నాలుగో రోజైన సోమవారం ఉదయం కల్పవృక్ష వాహన సేవ అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారు తిరుమల మాడవీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. కల్పవృక్ష వాహనంపై శ్రీవారి వైభవాన్ని తిలకించి భక్తులు పులకించిపోయారు. రాత్రి స్వామివారికి సర్వభూపాల వాహనసేవ జరగనుంది. మరోవైపు బ్రహ్మోత్సవాల్లో భాగంగా తిరుమలకు భక్తులు పోటెత్తుతున్నారు. దీంతో గోవిందనామ స్మరణతో సప్తగిరులు మార్మోగుతున్నాయి. భక్తులు వాహన సేవలను తిలకించి భక్తిపారవశ్యంలో మునిగి తేలుతున్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ కలగకుండా అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. తిరువీధులు భక్తులతో నిండిపోయి. గోవింత నామస్మరణలతో మారుమోగుతున్నాయి. తిరుమల శ్రీనివాసుని నవరాత్రి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. మరోవైపు శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో వివిధ కళాకారుల సాంస్కృతిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ప్రధానంగా.. శ్రీవారికి ఘనంగా నిర్వహించే గరుడ వాహనసేన మంగళవారం సాయంత్రం 6.30 నుంచి రాత్రి 11గంటల వరకు జరగనుంది. ఈ గరుడ వాహన సేవ కోసం టీటీడీ అధికారులు విస్తృత ఏర్పాట్లు చేశారు. గరుడసేవను తిలకించేందుకు లక్షలాదిగా తరలివచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని తిరుపతి జిల్లా పోలీసులు, టీటీడీ భద్రతాధికారులతో



కలిసి భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. దానిలో భాగంగా.. నేటి అర్థరాత్రి నుంచి కనుమ రహదారుల్లో ద్విచక్రవాహనాలను నిషేధించటంతో పాటు, కొండ కింద అలిపిరి దగ్గర వాహనాల పార్కింగ్ కోసం ప్రత్యేకంగా ఏర్పాట్లు చేశారు. శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో కీలక ఘట్టమైన గరుడ సేవకు పెద్ద సంఖ్యలో వచ్చే భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశామని టీటీడీ ఈవో శ్యామలరావు అన్నారు.

మాడవీధుల గ్యాలరీ రెండు లక్షల మంది భక్తులు వాహనసేవను తిలకించేందుకు వీలు ఉందని చెప్పారు. క్యూలైన్ల నుంచి మాడవీధుల కూడలికి పెద్దసంఖ్యలో భక్తులు చేరుకునేలా చర్యలు తీసుకున్నామన్నారు. భక్తులకు అన్న ప్రసాదాలు, పాలు, మజ్జిగ నిరంతరాయంగా పంపిణీ చేస్తామని వెల్లడించారు. అలాగే..



గరుడ సేవను తిలకించేందుకు మాడవీధుల్లో బయట ఉన్న భక్తులకు టీవీ స్క్రీన్స్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. శ్రీవారి గరుడ సేవకు పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేశామని తిరుపతి ఎస్పీ సుబ్బారాయుడు తెలిపారు. ఐదు వేల మంది పోలీసు బలగాలతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. గరుడ సేవ రోజున మూడున్నర లక్షల మంది భక్తులు వస్తారని అంచనా వేసినట్లు చెప్పారు. సీసీ కెమెరా నిఘాలో తిరుమల మొత్తం మానిటరింగ్ చేస్తామన్నారు. మరోవైపు.. తిరుమలలో ఎనిమిది వేల వాహనాలకు మాత్రమే పార్కింగ్ సదుపాయం ఉందని, మిగతా వాహనాలను తిరుపతిలో ఏర్పాటు చేసిన ఐదు హోల్డింగ్స్ పాయింట్స్‌లో పార్కింగ్ చేసుకొని.. అక్కడి నుంచి ఆర్టీసీ బస్సుల ద్వారా తిరుమలకు రావాలని ఎస్పీ సుబ్బారాయుడు సూచించారు.

# మోడీ తిరోగమన నిర్ణయాలు !

దేశంలో తిరోగమన రాజకీయాలను మోడీ పట్టించుకోవడం లేదు. మోడీ గురివింద సామెతలా..తన తప్పులను పక్కన పెట్టి ఎదుటి పక్షాలను విమర్శిస్తూ పోతున్నారు. బిజెపి అధికారంలోకి వచ్చి పదేళ్లు దాటినా పెద్దగా ఉపయోగం లేకుండా పోయింది. ప్రజలను విడిచి పాలన సాగిస్తున్న ఏకైక పార్టీకి మోడీ నాయకత్వం వహిస్తున్నారు. అయితే తమకుతాము బ్రహ్మాండంగా పనిచేస్తున్నామని, మంచి పాలన అందిస్తున్నామని చంకలు గుద్దుకుంటున్నారు. ధరల పెరుగుదుల, రూపాయి విలువ పడిపోవడం, పెట్రో ధరలు పెరగడం, బంగారం ధరలు పెరగడం, సిమెంట్ ధరలు పెరగడం, కూరగాయల ధరలు పెరగడం, నిత్యాసవర ధరలు పెరగడం, ఇళ్ల నిర్మాణాలు అందుబాటులో లేకపోవడం వంటివన్నీ మోడీ సాధించిన విజయాలుగా చెప్పుకోవాలి. ఇవన్నీ మరచి తెలంగాణలో రుణమాఫీ కాలేదని ఆరోపణలు చేయడం దారుణం కాక మరోటి కాదు. కరోనాలో లక్షల మంది చనిపోతే పట్టించుకోని దౌర్భాగ్యం చూశాం. చనిపో యిన కుటుంబాల లెక్కలను తక్కువ చేసిన వైనం చూశాం. మోడీ నిర్లక్ష్యం కారణంగా నిరుద్యోగం పెరుగు తోంది. పరిశ్రమలు మూతపడుతున్నాయి. ఉన్న పరిశ్రమలను తెగనమ్ముతున్నారు. రూపాయి విలువ పడి పోవడంతో అంతర్జాతీయంగా మారకం ధరలు పెరిగాయి. వంటనూనెల ధరలు పెరుగుతున్నా పట్టించు కోవడం లేదు. ఇలా చెప్పుకుంటూ పోతే అనేక సమ్యలే తప్ప పరిష్కార మార్గాలు కనపించడం లేదు. అందుకే మోడీ పట్ల ప్రజల్లో విశ్వాసం సన్నగిల్లుతోంది. ఏదో చేస్తార్న భ్రమలు తొలగిపోతున్నాయి. పదేళ్లలో చేయలేని వారు మరో ఐదేళ్లలో చేస్తారన్న ఆశలు లేవు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ కుదేలవుతోంది. జివెస్టీ భారం అంతా ఇంతా అని చెప్పడానికి లేదు. కాబూలీవాలా లాగా నెలకు ఎంత జివెస్టీ వసూళ్లు పెరిగాయన్న లెక్కలు చూసుకుని మురిసి పోతున్నారు. జివెస్టీ భారం తలకు మించి కావడంతో దానిని కట్టకుండా ఎగవేద్దామన్న ధోరణిలో వ్యాపారాలు సాగుతున్నాయి. అందుకే ఏదైనా వస్తువుతు కొనుగోలు చేస్తే జివెస్టీతోనా.. .లేకుండానా అని వ్యాపారులు అడుగుతున్నారు. దీనిని గుర్తించకుండా గుడ్డిగా జివెస్టీ అమలు చేస్తున్న తీరు ఆక్షేపణీయం. అందుకే మోడీ ఏకపక్ష నిర్ణయాలు, నిరంకుశ విధానాల కారనంగా ప్రజలు ప్రత్యమ్నాయం గురించి ఆలోచన చేస్తున్నారు. ఈ క్రమంలో కాంగ్రెస్ మళ్లీ పుంజుకుంటోంది. మొన్నటి సార్వత్రిక ఎన్నికల్లో బిజెపికి 240 సీట్లు మాత్రమే ఇవ్వడం వెనక ప్రజల్లో ఉన్న ఆగ్రహావేశాలు గుర్తించడం లేదు. ఇప్పుడు హర్యానా, కాశ్మీర్‌లలో కూడా బిజెపి వ్యతిరేకత కానవస్తోంది. బీహార్‌లో కండువాలు మారుస్తున్న నితీశ్ కుమార్ తీరుపైనా వ్యతిరేకత పెరుగుతోంది. మహారాష్ట్రలోనూ వ్యతిరేక పవనాలు వీస్తున్నాయి. ప్రజలు హిందుత్వ ఒక్కటే కోరుకోవడం లేదు. దానితో పాటు బతకాడానికి అవసరమైన పరిస్థితులు కావాలని చూస్తున్నారు. అవన్నీ లేనప్పుడు హిందుత్వ అన్నం పెట్టదని పాలకులు గుర్తించాలి. ఇవన్నీ ఆసరాగా చేసుకుని విపక్షాలు ఏకమవుతున్నాయి. అలాగే ఒక్కో రాష్ట్రంలో ఉన్న పార్టీలకు తోడు కొత్త పార్టీలు పుట్టుకుని వస్తున్నాయి. బీహరా రాజకీయాలను తీసుకుంటే అక్కడ నితీశ్‌తో కలసి అధికారంలో ఉన్న బిజెపి పెద్దగా ఏమీ చేయలేకపోతున్నది. దీంతో ప్రశాంత్ కిశోర్ కొత్త పార్టీతో ఆశలు కల్పిస్తున్నారు. ప్రచారకర్తగా, సలహాదారుగా ఉన్న ప్రశాంత్ కిశోర్ ఒక రాజకీయపార్టీని ఆరంభించి బిహార్ ఎన్నికల బరిలోకి దిగారు. ఎన్నో రాజకీయపక్షాలను గద్దెనెక్కించిన తాను, ప్రజల హృదయాలను గెలవలేనా? అన్న విశ్వాసం తో అక్టోబర్ 2 గాంధీజయంతినాడు 'జన్ సురాజ్' పార్టీని ప్రకటించారు. వచ్చే ఏడాది బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో, అన్ని స్థానాల్లోనూ పోటీచేసి, అధికం గెలిచి, అధికారాన్ని కైవసం చేసుకోగలనన్నది ఆయన విశ్వాసం. తనమీదతనకు అంత నమ్మకంతోపాటు, బిహార్ ప్రజలమీద ఆయనకు అంత విశ్వాసం ఉందని ప్రకటించుకున్నారు. ఇదంతా ఓ రకంగా చెప్పాలంటే నితీశ్, బిజెపి కూటమి వైఫల్యమనే చెప్పాలి. ఇప్పటికే ఉన్న నిషేధాన్ని తొలగించి మద్యాన్ని ప్రవహింపచేస్తానని ఆయన ప్రకటించాడు. అంటే ప్రజలు మద్యాన్ని కోరుకుంటున్నారు కానీ, నిషేధం కాదని గ్రహించాడు. ఓట్ల కోసం ఇలాంటి చౌకబారు ఎత్తుగడలు అందరూ అవలంబిస్తున్నారు. బిహార్‌లో మద్యనిషేధం అమలు మీద భిన్నాభిప్రాయాలున్నాయి. ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ తన నిర్ణయం సూపర్ హిట్ అని ఎలాగూ చెప్పుకుంటారు. మహిళలు నితీశ్‌ఫోటోను ఆరాధిస్తున్నారని, నిరుపేదల కుటుంబాలు బాగుపడి, కాస్తంత దాచుకుంటు న్నాయని ఆయన పార్టీ ప్రచారం చేసుకుంటుంది. ఈ పరిస్థితుల్లో, తాను బిహార్‌లో అధికారంలోకి వచ్చిన పావుగంటలో మద్యనిషేధాన్ని ఎత్తేస్తానని, రాష్ట్రంలో కుప్పకూలిన విద్యారంగాన్ని ఉద్ధరించడానికి ఆ సొమ్మును ఖర్చుచేస్తానని పీకే ప్రకటించారు. మద్యం అమ్మకాలద్వారా వచ్చే రాబడి ఎంత, విద్యారంగాన్ని బాగుచేయడానికి ఐదేళ్ళకాలంలో ఎంతకావాలన్న జమాఖర్చులు ఆయన ప్రజలకు విప్పిచెప్పారు. బిహార్‌కు రావాల్సిన డబ్బును మోదీ తన గుజరాత్‌కు తరలించుకుపోతున్నాడని, కేంద్రం నుంచి బిహార్‌కు రావ్వాల్సినదాన్ని రాష్ట్రనేతలు సాధించడం లేదని కొన్ని విమర్శలు సైతం పీకే చేశారు. అంటే బీహార్‌కు పెద్దగా కేంద్రం నిధులు ఇవ్వడం లేదన్నది గమనించవచ్చు. అలా ఏ ఇతర రాష్ట్రానికి కూడా పెద్దగా ఖర్చు చేయడం లేదు. తెలంగాణకు దమ్మిడీ ఇవ్వడం లేదు కానీ ఇక్కడి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారు. కర్నాటకలో అక్రమాలకు పాల్పడి అధికారం కోల్పోయాక ఇప్పుడు అక్కడ మళ్లీ అధికారం కోసం కుత్సిత రాజకీయాలు మొదలు పెట్టారు. ఇలాంటి రాజకీయాలను ప్రజలు ఎంతోకాలం సహించరు. ప్రజలకు మేలు చేయని నిర్ణయాలను స్వాగతించరని మోడీ ద్వయం ఎంత త్వరగా గుర్తిస్తే..దేశానికి అంత మంచిది.

## మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించిన పి.ఏ.సి.ఎస్ చైర్మన్ దంపతులు



జమ్మికుంట,అక్టోబర్ 07( ప్రజా మంటలు) : జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని మోత్కులగూడెం లో మహంకాళి యూత్ ఆధ్వర్యంలో దేవీ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ యొక్క కార్యక్రమానికి జమ్మికుంట వ్యవసాయం ప్రాథమిక సహకార సంఘం చైర్మన్, కౌన్సిలర్ పొనగంటి సంపత్ – శ్రీలత ఆధ్వర్యంలో గ్రామంలోని ప్రజలందరికీ మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జమ్మికుంట మున్సిపాలిటీ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు, తాసిల్దార్ రమేష్, మాజీ సర్పంచ్ పొనగంటి మల్లయ్య, స్థానిక కౌన్సిలర్లు, పొనగంటి రాము దయ్యాల శ్రీనివాస్, పాతకాల రమేష్, మద్ది లావణ్య –సంపత్, పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మహంకాళి యూత్ సభ్యులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# టీడీఎఫ్ ఇండియా ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు



సికింద్రాబాద్, అక్టోబర్ 07 ( ప్రజామంటలు) : తెలంగాణ డెవలప్ మెంట్ ఫోరం ఇండియా (టిడిఎఫ్) ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిగాయి. శంకర్‌పల్లి మండల పరిధిలోని మొకిల, పిల్లిగుండ్ల గ్రామ శివారులో వనిత చేయూత మహిళ విభాగం సౌజన్యంతో బతుకమ్మ వేడుకలు కన్నుల పండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిపిసిసి స్పోక్స్ పర్సన్ భవాని రెడ్డి హాజరై బతుకమ్మ వేడుకలను ప్రారంభించారు. మోకిలలోని మహిళలు అధిక సంఖ్యలో హాజరై బతుకమ్మ, దాండియా కార్యక్రమంలో నృత్యాలు చేశారు. బెస్ట్ ట్రెడిషనల్ బతుకమ్మ చేసిన మహిళకు మొదటి బహుమతి, మోస్ట్ క్రియేటివ్ బతుకమ్మ చేసిన మహిళకు రెండవ బహుమతి, బతుకమ్మ బుట్ట బొమ్మగా రెడీ అయిన మహిళకు మూడవ బహుమతిగా టిడిఎఫ్ ప్రకటించి వారికి బహుమతులుగా మొక్కలను ప్రధానం చేశారు. అనంతరం టిడిఎఫ్ ప్రెసిడెంట్ మట్ట రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రపంచంలో పూలను పూజించే ఏకైక పండుగ బతుకమ్మ పండుగ అన్నారు. ప్రపంచవ్యాప్తంగా వందకు పైగా దేశాలలో బతుకమ్మ పండుగను నిర్వహించడం తెలంగాణకు గర్వ కారణమన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బతుకమ్మ పండుగ విశ్వవ్యాపితం అయిందన్నారు. 9 రోజుల పాటు బతుకమ్మకు ప్రతి రోజూ ఓ రకమైన నైవేద్యం సమర్పిస్తారు. సుభిషి చైర్మన్ సతీమణి వాణి తిమ్మయ్యమాట్లాడుతూ తెలంగాణ ఆడపడుచులు అంతా సంబరంగా జరుపుకునే వేడుక బంధాలను, అనుబంధాలను గుర్తు చేస్తూ, ప్రకృతిని ఆరాధిస్తూ, తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని ప్రపంచానికి చాటి చెప్పే పండుగ బతుకమ్మ పండుగ అని పేర్కొన్నారు. తెలంగాణ అస్తిత్వం బతుకమ్మలోనే ఉందని ఆమె తెలియజేశారు.
నిజామాబాద్ జానపద బృందం వారిచే ఆలపించిన పాటలు అందరినీ ఉత్సాహపరిచాయి. బతుకమ్మ కార్యక్రమానికి శారద శారీస్, సుభిషి, విజేత సూపర్ మార్కెట్, నిఖిల కన్స్ట్రక్షన్స్ అండ్ డెవలప్మెంట్, ప్రాజన క్రియేషన్స్, రుచికరం, క్రిస్టల్ స్టింగ్స్ వాటర్ వంటి వారు స్పాన్సర్ చేశారు. బతుకమ్మ సంబరాలకు స్పాన్సర్ చేసిన వారిని వాణి వేణుగోపాల్ రెడ్డి అభినందించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా వాణి తిమ్మయ్య గారి కృతజ్ఞతలు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



మల్లాపూర్ అక్టోబర్ 07 (ప్రజా మంటలు) : మల్లాపూర్ మండల్ సంగెం శ్రీరాంపూర్ గ్రామంలో రోడ్డు పక్కకు ఆగి ఉన్న టాటా ఏస్ వాహనాన్ని, బైక్ పై వస్తున్న ఎల్లాపూర్ గ్రామంకు చెందిన అడ్లూరి నరసయ్య (40), ఢీకొని మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. పాతధామ్ రాజు పెల్లి నుండి ఎల్లాపూర్, తన యొక్క పల్సర్ మోటార్ పై వెళుతుండగా, సంగం శ్రీరాంపూర్ దగ్గరకు వచ్చేసరికి ముస్కరి ప్రసాద్ 30 సంవత్సరాలు మల్లాపూర్ అను అతను తన టాటా ఏసీ ని ఇలాంటి జాగ్రత్తలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా రోడ్డుపై గ్యాస్ లోడు బండిని ఆపగా అడ్లురి నర్సయ్య వెనుక నుండి టాటా ఏస్ బండి ని గుద్దుకొని తీవ్ర రక్త గాయాలయి అక్కడికక్కడే చనిపోయినాదని, అతని భార్య వడ్లూరు లక్ష్మీ ఫిర్యాదు చేయగా కేసు నమోదు CCహేశయినట్లు ఎస్ఐ కిరణ్ కుమార్ తెలిపారు.

## శ్రీ భక్తాంజనేయ దేవస్థానంలో విజయదుర్గ సేవ సమితి ఆధ్వర్యంలో బోనాల పండుగ



గొల్లపల్లి అక్టోబర్ 07 (ప్రజా మంటలు) : గొల్లపల్లి మండల కేంద్రంలో శ్రీ భక్తాంజనేయ దేవస్థానంలో విజయ దుర్గ సేవా ఆధ్వర్యంలో బోనాలతో గ్రామపంచాయతీ నుండి ఊరేగింపుగా బస్టాండ్ వద్ద కాంతారి నృత్యాలతో ఊరేగింపుగా బాజా భజత్రీ మేళాలకు డీజే చెప్పులతో బోనాలు మహిళలు సమర్పిస్తారు ఈ కార్యక్రమంలో భవాని దీక్షా పరులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# రైతు భరోసా కోసం అందించిన రైతు రక్షణ సమితి నాయకుల వినతి

ఎల్కతుర్తి అక్టోబర్ 07 (ప్రజా మంటలు) : ఎల్కతుర్తి మండలంలోని పలు గ్రామాలకు సంబంధించిన రైతు భరోసా 15000 రూపాయలు, ప్రతి రైతు కుటుంబానికి రెండు లక్షల వరకు రుణ మాఫీ చేయాలని కోరుతూ సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య కు వినతి పత్రం అందించిన రైతు రక్షణ కమిటీ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు వరికెల కిషన్ రావు హనుమకొండ జిల్లా అధ్యక్షులు హింగె భాస్కర్, ఈ సందర్భంగా కిషన్ రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రైతులకు రైతు భరోసా ఇవ్వకపోవడంతో రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని, రైతుల కష్టాన్ని ప్రభుత్వం ఆలోచించి తక్షణమే రుణమాఫీ చేసి, రైతు భరోసా అందజేయాలని కోరారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఎల్కతుర్తి అక్టోబర్ 07 (ప్రజా మంటలు) : ఎల్కతుర్తి మండలం దామెర గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2001–2002 పదో తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్నినిర్వహించారు. అపురూపమైన ఆ రోజులు ఎంతో అమూల్యమైనవి వసంతాల వెనుక దాగిన ఆత్మీయుత ఆహ్వానిస్తుంది స్నేహ పరిమళాలతో ఆనందంగా పసిప్రాయపు జీవన ఉషోదయపు వాకిళ్లలో జ్ఞాన బీజాలు ఎన్నో చల్లుతూ అక్షరాల అలింగనంతో నిత్యం ప్రకాశించే ఈ జ్యోతులకు వందనాలు చిన్ననాటి స్నేహితులు ఒకే చోట చదువుకొని పదో తరగతి పూర్తయ్యాక కొంతమంది ఉద్యోగాల్లో స్థిరపడగ మరికొంతమంది వ్యాపారం ఇతర రంగాల్లో కొనసాగుతున్నారు తమకు చదువు చెప్పిన ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. వారు చదువుకున్న రోజుల్లో జరిగిన మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకుని ఆడి పాడారు ఆత్మీయ పలకరింపులు అలింగణాల నడుమ నాటి మధుర స్మృతులను నెమరు వేసుకున్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులు ఉపాధ్యాయురాలు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మపురి ఎల్ఐసి కార్యాలయంలో ఏజెంట్ల నిరసన. .



ధర్మపురి అక్టోబర్ 07 (ప్రజా మంటలు) : ఎల్ఐసి ఏజెంట్ల సమస్యలను పరిష్కరించడంతోపాటు ఎల్ ఐ సి పాలసీల ప్రీమియంపై జీఎస్టీని తొలగించాలని డిమాండ్ చేస్తూ ధర్మపురి ఎల్ఐసి కార్యాలయంలో జీవిత బీమా ఏజెంట్లు సోమవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జీవిత బీమా ఏజెంట్ల యూనియన్ నాయకులు మాట్లాడుతూ పాలసీదారులకు పాలసీలపై బోనస్ రేటు పెంచాలని, జీవిత బీమా సంస్థ ఏజెంట్ల అపరిస్కృత సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎల్ఐసి ఏవో ఎస్ బి నరసయ్యకు వినతి పత్రం అందించారు.
ఈ కార్యక్రమంలో ఎల్ఐసి ఏజెంట్ల యూనియన్ నాయకులు భరతపు గుండయ్య , వొడ్డేటి భూమన్న, వేముల భాస్కర్, మల్లేశం, ఉప్పుల రామకృష్ణయ్య, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురిలో అమ్మవారిని దర్శించుకున్న మాజీ మంత్రి కొప్పుల



ధర్మపురి అక్టోబర్ 07 (ప్రజా మంటలు) : ధర్మపురి పట్టణంలో జరుగుతున్న దుర్గాదేవి శరన్నవరాత్రుల సందర్భంగా నవదుర్గ సేవా సమితి వారి ఆధ్వర్యంలో న్యూ టి.టి.డి కళ్యాణ మంటపం లో కొలువుదీరిన అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పాల్గొన్నారు.
అనంతరం అమ్మవారి సన్నిధిలో కొప్పుల ఈశ్వర్ గారికి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో నవ దుర్గ సేవా సమితి సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## కోరుట్లలో ఏ జి పి ని సన్మానించిన జువ్వాడి కృష్ణారావు

కోరుట్ల అక్టోబర్ 07 (ప్రజా మంటలు) : కోరుట్ల న్యాయస్థానంలో ప్రభుత్వ సహాయ న్యాయవాది( ఏ జి పి) గా నియమితులైన గోనె రాజేష్ ఖన్నాను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ఈరోజు ఘనంగా సన్మానించారు. పట్టణంలోని కృష్ణారావు స్వగృహం జువ్వాడి భవన్లో జరిగిన కార్యక్రమంలో ఏజీపీని ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో న్యాయవాదులు గంగుల రా%శీ%గోపాల్, కస్తూరి రమేష్, తోట ఆంజనేయులు, తోకల రమేష్, ఆడెపువినోద్, పట్టణ మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు మచ్చ కవిత తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం..




కోరుట్ల అక్టోబర్ 07 (ప్రజా మంటలు) : కోరుట్ల మండలం అయిలాపూర్ గ్రామం లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2005–2006 10వ తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థిని, విద్యార్థులు అందరు కలిసి 18సంవత్సరాల తరువాత మళ్ళీ కలుసుకోవడం జరిగింది. స్కూల్లో జరిగిన అలనాటి రోజులను గుర్తు చేసుకుంటూ ,ఆటపాటలతో ముచ్చటించుకున్నారు, ముఖ్య అతిధులుగా ఉపాధ్యాయులు, అంజిరెడ్డి, లక్ష్మి నర్సయ్య, భూమాచారి, నాగేశ్వర్, చాంద్ ఖాన్,తదితరులు పాల్గొన్నారు.
పత్రిక ప్రకటన

## కోయగూడాలో అక్రమ ఓటర్ జాబితా నమోదు పై కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ ఫిర్యాదు



కాగజ్ నగర్ అక్టోబర్ 07 (ప్రజా మంటలు) : కాగజ్ నగర్ డివిజన్ లోని కోయగూడా గ్రామంలో గల అక్రమంగా నమోదు చేసిన ఓటర్లను జాబితాలో నుండి తొలగించాలనే అభ్యర్థనతో సబ్ కలెక్టర్ కు గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. గ్రామం ఓటర్ల జాబితాలో కొన్ని పేర్లు అక్రమంగా నమోదు చేశారని, ఇది ఎన్నికలలో ముప్పు కలిగించే అంశమని స్థానికులతో కలిసి, బి ఆర్ ఎస్ నాయకులు, సిర్పూర్ నియోజకవర్గ కన్వీనర్ లెండుగురే శ్యామ్ రావ్ అన్నారు. ఈ అక్రమ నమోదు పై తక్షణ చర్య తీసుకోవాలని కోరారు. మాజీ సర్పంచ్ కె. లక్ష్మి మాట్లాడుతూ, ఈ సమస్యను పరిష్కరించకపోతే, భవిష్యత్తులో జరిగే ఎన్నికలపై అవినీతికి దారితీసే అవకాశం ఉందని హెచ్చరించారు. ఈ విషయంపై సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా సంబధిత అధికారులకు అక్రమ చర్యను పరిష్కరించాలని ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ నక్క మనోహర్, ఆఫీస్ ఇన్చార్జి దాసరి నరేందర్, చింత గూడ కోయవగు మాజీ సర్పంచ్ లక్ష్మీ గారియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్ ఎచ్ అర్ సి రాష్ట స్థాయి ఆత్మీయ సమ్మేళనం..

హైదరాబాద్ అక్టోబర్ 07 (ప్రజా మంటలు) : జాతీయ మానవ హక్కుల కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని రాష్ట్ర చైర్మన్ బద్దిపడిగ శ్రీనివాస్ రెడ్డి జ్యోతి ప్రజ్వలనం చేసి సభ ప్రారంభించారు. పలు జిల్లాల చైర్మన్ లు పలు సమస్యల విషయాలపైన ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లాలనికోరారు. రాష్ట్ర చైర్మన్ బద్దిపడిగ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, సంస్థ విధివిధానాల గురించి వివరిస్తూ అవినీతి అక్రమాలను వెలుకి తీసి న్యాయ స్థానాల ద్వారా అరికట్టడం ప్రతి నిరుపేద సామాన్యులకు న్యాయసలహాలు సేవలు అందివ్వడం ప్రజల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లడం అలాగే పేద ప్రజలకు ప్రభుత్వ పథకాలు దక్కేల కృషి చేయడం విద్య వైద్యంలో ఉన్న లోపాలు గుర్తించిరాష్ట్ర సభ్యులకు జిల్లా చైర్మన్ లకు, పలు సభ్యులకు ఐడి కార్డుల పంపిణి రాష్ట్ర చైర్మన్ చేతులమీదుగా ఎందుకోవడం జరిగింది. మరియూ పలు సభ్యులు రాష్ట్ర చైర్మన్ గారికి శాలువాలో సన్మానిచడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మరియు 33 జిల్లా ల చైర్మన్ ల తో పాటు మేధావుల వర్గానికి చెందిన సభ్యులు పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమం ఇంత పెద్ద ఎత్తున స్పందన రావడం చాలా సంతోష దాయకమని తెలిపారు.



## ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎస్ఐ సిహెచ్ సతీష్



గొల్లపల్లి అక్టోబర్ 07 (ప్రజా మంటలు) : గొల్లపల్లి మండల లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ మస్క కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో రేకుర్తి కంటి ఆసుపత్రి చైర్మన్ లయన్ కొండ వేణుమూర్తి, వైస్ చైర్మన్ లయన్ చిదుర సురేష్ సహకారంతో నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని ప్రారంభించిన గొల్లపల్లి ఎస్ఐ చిర్రసతీష్ , రీజనల్ తన్నీరు రాజేందర్... కార్యక్రమంలో పాల్గొన్న కార్యదర్శి సాయిని నరహరి, కోశాధికారి శాతల సత్యనారాయణ, మహంకాళి శేఖర్, బోల్లం రమేష్, చాడ వెంకటరమణ, అశోక్ రావు, బలభక్తుల కిషన్,సురేష్, తాడూరి సత్యనారాయణ, తో పాటు పెద్ద ఎత్తున ప్రజలు హాజరయ్యారు.

## దుర్గామాత అమ్మవారిని దర్శించుకున్న కాంత కుమారి



గొల్లపల్లి అక్టోబర్ 07 (ప్రజా మంటలు) : గొల్లపల్లి మండలము లోనీ దేవి నవరాత్రుల సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సతీమణి శ్రీమతి కాంత కుమారి అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో భవానీ మాతలు దీక్ష పరులు పాల్గొన్నారు.

## పోల్ బాల్ టెంపులో మర్రి పురూరవరెడ్డి పూజలు



సికింద్రాబాద్, అక్టోబర్ 07 ( ప్రజామంటలు ) : బన్సీలాల్ పేట్ డివిజన్ లోని పద్మారావు నగర్ లో ఉన్న పోల్ బాల్ హనుమాన్ దేవాల యములో, దేవి నవ రాత్రులను పురస్కరిం చుకుని ఏర్పాటు చేసిన దుర్గాదేవి దేవి మండపంలోని శ్రీ దుర్గామాతను రాష్ట్ర బిజెపి యువమోర్చా నాయకులు మర్రి పురూరవ రెడ్డి సోమవారం దర్శించుకున్నారు. ఈసందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు అమ్మవారి పరిమళ తీర్థ ప్రసాదాలను పురూర వరెడ్డికి అందచేసి, ఆశీర్వచనం చెప్పారు. బిజెపి డివిజన్ అధ్యక్షులు ఉమేష్ ఖండేల్వాల్ , స్థానిక బిజెపి నాయకులు చంద్ర పాల్ రెడ్డి, శ్రీకర్ , వికాస్ , శ్రవణ్ పాల్గొన్నారు.

## అసంఘటిత కార్మికుల సెల్ అధ్యక్షుడిగా గంట రాజు సాగర్



సికింద్రాబాద్, అక్టోబర్ 07 ( ప్రజామంటలు) : తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అఖిల భారత అసంఘటిత కార్మికుల మరియు ఉద్యోగుల కాంగ్రెస్ - తెలంగాణా కమిటీ లో సికింద్రాబాద్ నియోజకవర్గం అడ్డగుట్ట డివిజన్ కు చెందిన గంట రాజు సాగర్ ను సికింద్రాబాద్ జిల్లా కు చైర్మన్ గా నియమించారు. ఈమేరకు తెలంగాణ రాష్ట్ర చైర్మన్ కౌసిల్ సమీర్ చేతులమీదుగా నియమాక పత్రాన్ని గంటరాజు సాగర్ కు సోమవారం అందచేశారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర చైర్మన్ వేణుగోపాల్ ప్రధాన కార్యదర్శి ప్రతాప్ రెడ్డి మాజీ హైదరాబాద్ ఎస్సీ సెల్ జాయింట్ కన్వీనర్ భూపతి హరీ మాజీ సికింద్రాబాద్ యూత్ కాంగ్రెస్ వాయిస్ ప్రెసిడెంట్ అనంత్ కృష్ణా రావు, నవీన్ కుమార్, సాయి చందర్, ప్రభుదేవ్ పాల్గొన్నారు

## దుర్గామాత నవరాత్రి ఉత్సవాల్లో 108 రకాల వంటకాలతో నైవేద్యాలు



జనగామ అక్టోబర్ 7 (ప్రజామంటలు) : జనగామ జిల్లా కేంద్రంలో స్థానిక ఎమ్మార్వో ఆఫీస్ ప్రాంగణంలో వినాయకగుడిలో దుర్గామాత నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అంతర్జాతీయ శ్రీ శైవ క్షేత్ర వనితా గ్రూపు ఆధ్వర్యంలో నాలుగవ రోజు 108 రకాల వంటకాలతో అమ్మవారికి నైవేద్యాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో అప్పయ్య శాస్త్రి, శ్రీనివాస్ , ప్రసాద్ పురోహితుల ఆధ్వర్యంలో భక్తులు గుండ గీత, సంతోషి, వరలక్ష్మి,రత్నమ్మ, రాజేశ్వరి పాల్గొన్నారు.

## శ్రీ మహా చండీదేవి అలంకరణలో అమ్మవారు



జనగామ అక్టోబర్ 7 (ప్రజామంటలు): అభయాంజనేయ స్వామి జనగామ గిర్నిగడ్డ ప్రాంతంలో శ్రీదేవి శరన్నవరాత్రు ఉత్సవాలు ఆరవ వార్షికోత్సవ సందర్భంగా, జై శ్రీరామ్ యూత్ అసోసియేషన్ వారిచే కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. శ్రీ దుర్గా అమ్మవారు శ్రీ మహా చండీదేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. శ్రీ దుర్గా అమ్మవారికి మహిళా భక్తులు పసుపు, కుంకుమ, అక్షంతలతో పూజా కార్యక్రమం నిర్వహించిన అనంతరం, అమ్మవారి నైవేద్యం భక్తులకు ప్రసాదంగా అందజేశారు. ఈ పూజా కార్యక్రమంలో పూజారి చంద్రశేఖర శర్మ , జై శ్రీరామ్ యూత్ అసోసియేషన్ సభ్యులు శివరాజ్ యాదవ్, బింగి రమేష్, సందీప్, అరుణ్, సంతోష్,నా రం శ్రీధర్, వినయ్ కృష్ణ, మచ్చ రాజు, సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీదేవి నవరాత్రి ఉత్సవాలు అన్నదానం

జనగామ అక్టోబర్ 7 (ప్రజామంటలు): జనగామ పట్టణంలోని పాత బీట్ బజారులో గణేష్ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న శ్రీదేవి నవరాత్రి ఉత్సవాలు భాగంగా అన్నదానం చేశారు. కార్యక్రమానికి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మహంకాళి హరిశ్చంద్ర గుప్త ప్రారంభించగా దాదాపు 700 మందికి అన్న ప్రసాద వితరణ చేశారు. ఈకార్యక్రమంలో అయిత శ్రీకాంత్ బుస్సా పాండు సోమ హనుమంతరావు హరిప్రసాలోయ బచ్చు అశోక్ మరియాల శ్రీకాంత్ గోవింద్ %శ్రీ% లోహియా నర్సింగ్ సా పెద్ది సత్తు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా



జనగామ అక్టోబర్ 07 (ప్రజామంటలు): సోమవారం నాడు, జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, (రెవెన్యూ) రోహిత్ సింగ్ లతో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజావాణిలో ప్రజలు వివిధ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తు చేసుకున్న వారి అర్జీలను పరిశీలించి, త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.మేకలగట్టు గ్రామం, రఘునాథపల్లి మండలానికి చెందిన కుమార్ రెవెన్యూ శాఖకు సంబంధించి సర్వే నంబర్ 198, 198/1, 206, 50, 51లలో తమ తల్లిదండ్రుల ఆస్తిని తన తమ్ముడు అక్రమంగా పట్టా చేయించుకొనుటకు చూస్తున్నందున, ఆ భూమిని తన తమ్ముడి పేరిట పట్టా, రిజిస్ట్రేషన్ చేయకూడదని దరఖాస్తు చేసుకున్నారు.రామన్నగూడెం గ్రామం, కొడకండ్ల మండలానికి చెందిన రవి, పాండు, శంకర్ రెవెన్యూ శాఖకు సంబంధించి సర్వే నంబర్ 703 బంజారకుంట కట్టపై గుడి నిర్మించారు. ఆ గుడిని తొలగించుట గురించి దరఖాస్తు చేసియున్నారు. తాటికొండ గ్రామం, ఘనపూర్ (స్టేషన్) మండలానికి చెందిన ఏ. రాజమ్మ, రెవెన్యూ పరిధిలోని సర్వే నం. 132లో వేరే వ్యక్తులు పట్టా చేసుకున్నారు. ఆ భూమిలో తనకు రావలసిన (01:00) భూమిని ఇప్పించుట కొరకు ఆర్జీ ద్వారా కోరారు. జనగామ మండలం, ఎర్రగొల్లపహాడ్ కు చెందిన బైరగొని కళావతి, ఇంటి నిర్మాణం కొరకు గ్రామ పంచాయతీలో అన్ని అనుమతులు తీసుకున్న క్రమంలో 14/6/24న పంచాయతీ కార్యదర్శి తనతో అసభ్యకరంగా ప్రవర్తించినందున, 16/6/24న జనగామ ఎస్ఐకి ఫిర్యాదు చేయగా, మూడు నెలలు కావస్తున్నా ఎలాంటి విచారణ చేయకుండా జాప్యం చేయుట గురించి వినతిపత్రం సమర్పించనైనది.ఇటకాలపల్లి గ్రామం, బచ్చన్నపేట మండలానికి చెందిన వై. కనకయ్య, రెవెన్యూ శాఖకు సంబంధించి సర్వే నంబర్ 220, 236 లలో మాన్యం భూమికి పట్టా, పాసు పుస్తకం ఇప్పించుట కోసం దరఖాస్తును సమర్పించినారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వివిధ శాఖలకు సంబంధించి, మొత్తం (44) దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. అలాగే జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి బ్యాంకు లింకేజ్ కింద రూ. 15 కోట్ల చెక్కును స్వయం సహాయక సంఘాల మహిళలకు అందజేశారు. అదే విధంగా ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదుల పరిష్కారానికై అన్ని మండలాల సంబంధిత తహసిల్దార్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.

ఈ ప్రజావాణి కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, జనగామ ఆర్డీఓ కొమురయ్య, జెడ్పీ సిఈఓ సరిత, డిఆర్డిఓ వసంత, మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, డిఈఓ రాము, డిఎఓ రామారావు నాయక్, డిపిఓ స్వరూప, డీఎంహెచ్ఓ రవీందర్ గౌడ్, డీడబ్ల్యూఓ జయంతి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు ఐక్య సంఘం అధ్యక్షులుగా జాబు పోచన్న



బుగ్గారం అక్టోబర్ 07 (ప్రజామంటలు) : జగిత్యాల జిల్లా బుగ్గారం గ్రామములోని మున్నూరు కాపు ఐక్య సంఘం అధ్యక్షులుగా సోమవారం జాబు పోచన్న ఎన్నికయ్యారు. అధ్యక్ష పదవికి ముగ్గురు అభ్యర్థులు పోటీ పడగా స్థానిక పోచమ్మ ఫంక్షన్ హాల్ లో సోమ వారం ఎన్నికలు నిర్వహించారు. గ్రామం లోని ఆరు వేర్వేరు సంఘాలకు చెందిన మున్నూరు కాపు ప్రతి నిధులు ఓట్లు వేశారు. ఈ ఎన్నికల్లో జాబు పోచన్న కు అత్యధిక ఓట్లు పోలవడంతో ఆయన విజయం సాధించారు. అనంతరం పూర్తి స్థాయి కమిటీని నియామకం చేశారు. ఉపాధ్యక్షులు గా దసర్తి పూర్ణ చంధర్, దసర్తి రవి, ప్రధాన కార్యదర్శి గా గంజి పరంధాములు, కోశాధికారులు గానూర పోషన్న, జంగ ప్రవీణ్, ప్రచార కార్యదర్శి గా కప్పల శంకరయ్య లను నియమించారు. నూతన కమిటీని శాలువాలతో ఘనంగా సత్కరించారు. బుగ్గారం గ్రామములోని ఆరు వేర్వేరు సంఘాలకు చెందిన ప్రతినిధులు, సభ్యులు, గ్రామస్తులు, జిల్లా మున్నూరు కాపు సంఘం నాయకులు షేర్ విజయ్ లతో పాటు పలువురు ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు. చాకలి ఐలమ్మ, మల్లు స్వరాజ్యంల పోరాట స్ఫూర్తితో బిజెపి మతోన్మాద మహిళా వ్యతిరేక విధానాలపై మహిళ ఉద్యమాలు చేయాలి.



## చాకలి ఐలమ్మ, మల్లు స్వరాజ్యంల స్ఫూర్తితో బిజెపి మతోన్మాద మహిళా వ్యతిరేక విధానాలపై ఉద్యమాలు చేయాలి

### ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు అరుణ జ్యోతి

జనగామ అక్టోబర్ 7 (ప్రజామంటలు): వీరనారి చాకలి ఐలమ్మ, మల్లు స్వరాజ్యం పోరాట స్ఫూర్తితో బిజెపి మతోన్మాద మహిళా వ్యతిరేక విధానాలపై మహిళ ఉద్యమాలు చేయాలని ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు అరుణ జ్యోతి అన్నారు. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జనగామ జిల్లా మూడో మహాసభలు పట్టణంలో నిర్వహించారు. మహాసభల ప్రారంభ సూచికగా జిల్లా అధ్యక్షురాలు ఇవి అహల్య జెండా ఆవిష్కరించారు.చాకలి ఐలమ్మ, మల్లు స్వరాజ్యం చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం జరిగి మహాసభకు అధ్యక్షులుగా ఇర్రి అహల్య వ్యవహరించారు. ఈ సందర్భంగా అరుణ జ్యోతి మాట్లాడుతూ, వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాల పురిటి గడ్డ, మొదట తిరుగుబాటు ప్రారంభించిన చాకలి ఐలమ్మ మలు స్వరాజ్యంల వారసత్వముగా అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం మహిళల హక్కుల కోసం పోరాటాలు నిర్వహిస్తుందని, ముఖ్యంగా 2014లో కేంద్రంలో బిజెపి అధికారంలో వచ్చిన నాటి నుండి మహిళా హక్కులను కాలరాస్తూ మహిళా చట్టాలను నిరుగార్చుతూ మహిళలపై దాడులు దౌర్జన్యాలు పెరిగిపోతూ న్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలోఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు నాయకురాలు ఆశ లత, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి షబానా జిల్లా నాయకులు పందిళ్ళ కళ్యాణి మోకు భవాని సిహెచ్ శ్రీలత సౌందర్య నిర్మల రమాదేవి నిర్మల కావ్య మమత రజిత రమ పుల్లమ్మ రాములమ్మ మంగమ్మ అనిత అంజమ్మ పాల్గొన్నారు.

## పాలస్తినాపై ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధాన్ని ఆపాలి సిపిఐ, సిపిఎం, సిపిఐఎం లిబరేషన్ పార్టీల డిమాండ్




జనగామ అక్టోబర్ 07 (ప్రజామంటలు) : ఇజ్రాయిల్ దేశం పాలస్తీనా పై దాడి చేసి దురాక్రమంగా ఆ దేశం లోకి చొరబడి దాడి చేసి అనేకమంది పౌరులను చంపి నేటికీ సంవత్సరం అవుతున్న సందర్భంగా ఇజ్రాయిల్ యుద్ధ ఉన్మాదం నశించాలని పాలస్థిలపై యుద్ధం ఆపాలని అక్కడ శాంతిని నెలకొల్పాలని వామపక్ష పార్టీలు అక్టోబర్ 7న దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలకు పిలుపు నిచ్చారు. జనగామలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద సిపిఐ సిపిఎం సిపిఐ ఎం లిబరేషన్ పార్టీల ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి సిపిఎం పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ సిపిఐ పట్టణ కార్యదర్శి సొప్పరి సోమయ్య అధ్యక్షత వహించగా ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి సిహెచ్ రాజారెడ్డి సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం కనకా రెడ్డి లిబరేషన్ జిల్లా కార్యదర్శి గుమ్మడి రాజుల సాంబయ్య పాల్గొని మాట్లాడుతూ అమెరికా సామ్రాజ్యవాదం అండదండలతో ఇజ్రాయిల్ దేశం పాలస్తీనా పై అక్రమంగా చొరబడి దాడులు చేస్తూ ఆ పౌరుల యొక్క హక్కులను కాలరాస్తూ పౌరులపై యుద్ధం చేస్తూ అనేకమంది పౌరులను చంపడమే కాకుండా ఆస్తులను ధ్వంసం చేస్తూ పాలస్తీనా ప్రజలపై హత్యలు అత్యాచారాలు దాడులు కిడ్నాప్లు దౌర్జన్యాలు చేస్తూ పాలస్తీనాదేశాన్ని నాశనం చేయడానికి ఇజ్రాయిల్ ప్రయత్నం చేస్తుంది. ఈ దాడుల్లో మహిళలు చిన్నపిల్లలు స్కూల్ విద్యార్థులు కూలిన బిల్డింగుల కింద వైమానిక దాడుల్లో 51,000 మంది పాలస్తిన పౌరులు చనిపోయినారు. అమెరికా సామ్రాజ్యవాదం వారు తయారు చేసిన ఆయుధాలు నమ్ముకొని బ్రతకడానికి దేశాల మధ్య విద్వేషాలు సృష్టించి యుద్ధాలు చేసుకునే విధంగా ప్రోత్సహించి వారి ఆయుధాలను అమ్ముకొని వ్యాపారం చేసుకుంటూ ఆయా దేశాల ఆర్థిక వ్యవస్థను ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్థను నాశనం చేయడానికి అమెరికా సామ్రాజ్యవాదులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారన్నారు. అమెరికా సామ్రాజ్యవాద కుటిలయత్నాలను దేశ పౌరులు అందరు కూడా వ్యతిరేకించాలని ఖండిం చాలని పార్టీలు పిలుపునిచ్చాయి. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు సాయిలు సిహెచ్ అరుణ, ఎం శ్రీశైలం, జి బాలరాజు, ఐలయ్య, సిపిఎం నాయకులు ఆర్ . రాజు, ఎస్ రమేష్. బి గోపి. బి చందు. నాయక్. పి ఉపేందర్. ఆర్.మిత్య నాయక్. లింగం. పి లలిత. లిబరేషన్ నాయకుడు జీడి సోమయ్య. వామపక్ష పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాటమయ్య రక్షణ కవచం కిట్టు పై గీత కార్మికులకు శిక్షణ



జమ్మికుంట,అక్టోబర్ 07( ప్రజా మంటలు) : తెలంగాణ రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఇల్లందకుంట మండల కేంద్రంలోని తాటి వనంలో కాటమయ్య రక్షణ కవచం కిట్టు పై గీత కార్మికులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు..పూర్వకాలం నుంచి గీత కార్మికులు ఒకే విధమైన మోకు, ముత్తాదును ఉపయోగిస్తూ వాటితో తాటిచెట్టు ఎక్కేటప్పుడు ప్రమాదవశాత్తూ జారి కిందపడి ప్రాణాలు కోల్పోవడమో, కాళ్లు, చేతులు, నడుములు విరిగి మంచానికే పరిమితమయ్యే అవసరం లేకుండా నూతనంగా తయారు చేసిన కాటమయ్య రక్షణ కవచం కిట్టు పనితీరు భద్రత పై కరీంనగర్ జిల్లా శిక్షణ ఇంచార్జి జాగిరి అంజిగౌడ్ ఆధ్వర్యంలో శిక్షణ ఇచ్చారు..ప్రభుత్వం ఇచ్చే ఈ సేఫ్టీ మోకు కిట్ లో మొత్తం ఆరు పరికరాలు ఉన్నాయని తాడు, క్లిప్పులు, హ్యాండిల్స్, స్లింగ్ బ్యాగ్, లెగ్ లూప్ అందిస్తామని అన్నారు..ప్రస్తుతం వాడే మోకుకు అదనంగా ఈ బలమైన రోప్ ను బిగించి. అలాగే గీత కార్మికుల నడుముకు ఉండే ముస్తాదుతో పాటు చుట్టూ బెల్ట్ బిగిస్తారని,తాడి చెట్టు ఎక్కేటప్పుడు మోకు కు ఉండే సేఫ్టీ రోప్ ను వారి నడుముకు ధరించిన బెల్ట్ కు బిగించాలని,. దీంతో తాటిచెట్టు ఎక్కేటప్పుడు, దిగేటప్పుడు ప్రమాదవశాత్తు జారినా కిందపడకుండా ఆపేస్తుందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా గీతకార్మికులందరికీ ఉచితంగా ఈ సేఫ్టీ మోకుల పంపిణీ చేసిందని అన్నారు.. గీతా కార్మికులకు ఇచ్చే కాటమయ్య సేఫ్టీమోకుల కోసం హాజరైన గీత కార్మికుల నుండి గౌడ సంఘం గుర్తింపు కార్డు, ఆధార్ కార్డు లతో దరఖాస్తు స్వీకరించారు.. దరఖాస్తు చేసుకున్న ప్రతి గీత కార్మికునికి భవిష్యత్ లో పంపిణీ చేస్తామని తెలిపారు.

# బహుజన బతుకమ్మకు భారీగా తరలిన మహిళలు

## హాజరుకానున్న మంత్రి పొన్నం ప్రభాకర్, అరుణోదయ సంస్కృతిక సమాఖ్య గౌరవాధ్యక్షురాలు విమలక్క







భీమదేవరపల్లి అక్టోబర్ 07 (ప్రజామంటలు) : మహిళలపై అత్యాచారాలు ప్రతిఘటిద్దాం – మహిళ ఆత్మ గౌరవాన్ని నిలబెడదాం అనే నినాదంతో హుస్నాబాద్ లో నిర్వహిస్తున్న బహుజన బతుకమ్మకు భీమదేవరపల్లి మండలం లోని మహిళలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర రవాణా శాఖ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరయ్యారు. మహిళా గాయకురాలు, అరుణోదయ సాంస్కృతిక సంస్థ గౌరవ అధ్యక్షురాలు విమలక్క నేతృత్వంలో వేలాది మంది మహిళలతో బహుజన బతుకమ్మను అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భీమదేవరపల్లి మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. పార్టీలకతీతంగా మహిళలు ఈ బతుకమ్మ కార్యక్రమంలో పాల్గొనడం విశేషం.

# తెలంగాణ ఉద్యమకారుల ఫోరం యువజన విభాగం రాష్ట్ర కో కన్వీనర్ గా అన్నం ప్రవీణ్..

జమ్మికుంట అక్టోబర్ 07 (ప్రజా మంటలు) :



తెలంగాణ ఉద్యమకారుల ఫోరం వ్యవస్థాపకులు డాక్టర్ చీమ శ్రీనివాస్ సారథ్యంలో రాష్ట్ర నూతన కమిటీ 60 మందితో ఏర్పాటైన సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గం ఇల్లందకుంట మండలానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు అన్నం ప్రవీణ్ ను యువజన విభాగం రాష్ట్ర కో కన్వీనర్ గా నియామకం అయ్యారు. సాగి, కేసులకు జైళ్లకు సైతం వెనకడుగు వేయకుండా కీలక పాత్ర పోషించిన ఘనత తెలంగాణ ఉద్యమాకారులదని అన్నం ప్రవీణ్ తెలిపారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఉద్యమకారులందరూ అన్నీ కోల్పోయి రాష్ట్రాన్ని సాధిస్తే, ఉద్యమకారుల, అమరవీరుల త్యాగాల పునాదుల మీద అధికారం చేపట్టిన %ఖజ=% ప్రభుత్వం ఉద్యమకారులను తీవ్రంగా నష్ట పరిచి, నిర్లక్ష్యం చేసిందని తెలిపారు. కానీ ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారుల

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమకారులతోనే సాధ్యమైందని అన్నం ప్రవీణ్ తెలిపారు. తెలంగాణ ఉద్యమమే ఉద్యోగంగా, ఎటువంటి స్వప్రయోజనం లేకుండా నిస్వార్థంగా ముందుకు ఆకాంక్షలను నెరవేర్చడానికి సిద్ధంగా ఉందని తెలిపారు. ఉద్యమకారుల సమస్యలను పరిష్కరించడానికి నిత్యం కృషి చేస్తానని అన్నం ప్రవీణ్ తెలిపారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పరిశీలించిన ఎమ్మెల్యే డా సంజయ్



జగిత్యాల అక్టోబర్ 7( ప్రజా మంటలు) : నూకపల్లి డబల్ బెడ్ రూం ఇండ్ల మౌలిక వసతుల నిర్మాణ పనులను అధికారులు, నాయకులతో కలిసి జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ పరిశీలించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, 2008 లో ఇందిరమ్మ ఇండ్ల పథకంలో 4 వెల ఇండ్లకు 400 మాత్రమే స్లాబ్ దశ పూర్తి అయ్యాయి...1600 ఇండ్లు బేస్మెంట్ మాత్రమే అయ్యాయని,నేడు 4520 ఇండ్లను పూర్తి చేయటం జరిగిందని తెలిపారు.

గతంలో నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లకు సైతం మౌలిక వసతుల కల్పన జరగలేదని, నూకపల్లి అర్బన్ హౌసింగ్ కాలనీలో మౌలిక వసతులు కరెంటు నీళ్ల వసతి ,డ్రైనేజీ పనులను పరిశీలించారు. మౌలిక వసతులు కల్పించి, చెట్ల పొదలు తొలగించే విధంగా మున్సిపల్ ఛైర్మెన్, కమిషనర్ ను ఆదేశించారు. అమృత్ కార్యక్రమంలో భాగంగా 36 కోట్ల తో డబల్ బెడ్ రూం ఇండ్ల కు తాగునీటి సౌకర్యం కల్పించాలని, ఇప్పటికే నివాసముంటున్న లబ్ధిదారులకు నీటి సమస్య ఉందని సమస్య పరిష్కరించాలని, పేదింటి సొంతింటి కల డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం అని, అతిత్వరలోనే మౌలిక సదుపాయాలు దాదాపు పూర్తవుతాయని, భారీ వర్షాల కారణంగా కొంత పనులు ఆలస్యం అయ్యాయని అన్నారు .ఈ కార్యక్రమంలో కమిషనర్ సమ్మయ్య, అడువాల లక్ష్మణ్,మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం,కౌన్సిలర్ చాంద్ పాషా, ఏ ఈ లు రాజ మల్లయ్య, శరన్,మున్సిపల్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# అధికారులందరూ నిబద్ధతతో పనిచేయాలి

## జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

జనగామ అక్టోబర్ 07 (ప్రజామంటలు) : అధికారులందరూ నిబద్ధతతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ఆదేశించారు. సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులందరితో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ నెల 9వ తేదీన సాయంత్రం 4 గంటలకు ఎల్.బీ.స్టేడియంలో డీఎస్సీ అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేత కార్యక్రమం ఉన్నందున, జిల్లా నుంచి (220) మంది అభ్యర్థులను, 9న ఉదయం 9 గంటలకు (5) బస్సులో తరలిస్తున్నట్లు వివరించారు. ఇందు కోసం ఐడీ కార్డుల జారీ, లైజెనింగ్ అధికారుల నియామకం, భోజనం, వసతి, ఫ్లెక్సీ, ఐదుగురు వైద్యులు, ఇతర ఏర్పాట్లకు తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత డీఈఓ, డీఏఓ, పోలీసు, డీసీఎస్ఓ, డీఎం సీఎస్, డీఎంహెచ్ఓలను ఆదేశించారు. సీఎం ప్రజావాణి, జిల్లా స్థాయిలో పెండింగ్ లో ప్రజావాణి అర్జీలను వచ్చే వారం లోగా పరిష్కరించాలని సూచించారు. మరో మూడు నెలల్లో ఈ-ఆఫీసు ఫైలింగ్ ప్రారంభంకానున్నందున, ఆయా శాఖల జూనియర్ అసిస్టెంట్, డేటా ఎంట్రీ ఆపరేటర్ లకు శిక్షణను త్వరగా పూర్తిచేయాలన్నారు. ఈ నెల మూడవ వారంలో కేరళ నుంచి జిల్లాలోని (20) గ్రామాల సందర్శనకు జాతీయ బృందం రానుందని, గ్రామీణాభివృద్ధిలో కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు తీరును పరిశీలించనుందని, అందుకు సంబంధించి పెన్షన్, ఉపాధి హామీ పనులను పూర్తిచేయాలని, రికార్డులను, రిజిస్టర్ లను సక్రమంగా నిర్వహించాలని సంబంధిత డీపీఓ, డీఆర్డీఓ అధికారులకు సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, జనగామ ఆర్డీఓ కొమురయ్య, జెడ్పీ సీఈఓ సరిత, డీఆర్డీఓ వసంత, డీఈఓ రాము, డీపీవో స్వరూప, డీఏఓ రామారావు నాయక్, మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, వివిధ శాఖల సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# సమస్యల పరిష్కారంతో ప్రజల అసౌకర్యాలు దూరం

## ఎమ్మెల్యే తలసాని

### బన్సీలాల్ పేట లో ఎమ్మెల్యే పర్యటన



సికింద్రాబాద్, అక్టోబర్ 07 ( ప్రజామంటలు ) : సమస్యలను పరిష్కరించడం ద్వారా ప్రజలకు కలుగుతున్న అసౌకర్యాన్ని దూరం చేయాలని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సోమవారం బన్సీలాల్ పేట డివిజన్ లోని గొల్ల కొమురయ్య కాలనీలోని మెయిన్ రోడ్ పై జరుగుతున్న అభివృద్ధి పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఈ రోడ్డు ఎప్పుడు మురుగునీటితో నిండి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యేవారని పేర్కొన్నారు. ప్రజల అవస్థలను చూసి సమస్య పరిష్కారం కోసం డ్రైనేజీ, వాటర్ లైన్ లను ఏర్పాటు చేసి అనంతరం వైట్ టాపింగ్ రోడ్డు నిర్మాణం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. అయినప్పటికీ కొన్ని చోట్ల డ్రైనేజీ నీరు రోడ్డుపైకి వస్తున్నాయని స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకు రాగా సమస్య పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జయనగర్ గార్డెన్ స్థానిక ప్రజల అవసరాల నిమిత్తం కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపట్టగా అసంపూర్తిగా నిలిచిపోయిందని, అందుకున్న అడ్డంకులను గుర్తించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ సమ్మయ్యను ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈఈ సుదర్శన్, వాటర్ వర్క్స్ జీఎం వినోద్, శానిటేషన్ డీఈ దేవేందర్ రెడ్డి ఉన్నారు.

### పోల్ బాల్ హనుమాన్ ఆలయంలో పూజలు

దేవీ నవరాత్రులలో భాగంగా మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ సోమవారం పద్మారావు నగర్ లోని పోల్ బాల్ హనుమాన్ దేవాలయం లో అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం ఈఓ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కు తీర్థ ప్రసాదాలను అందజేసిన అనంతరం పండితులు వేద మంత్రాలతో ఆశీర్వచనం చేశారు. ఆలయ చైర్మన్ రాజేశ్ గౌడ్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# నాగారం లో భక్తాంజనేయస్వామి దర్శించుకున్న వొడితల ప్రణవ్..

## - ఆలయంలోని అంజన్న విగ్రహానికి మకర తోరణం బహుకరణ..



జమ్మికుంట (ప్రజా మంటలు ) హుజురాబాద్ నియోజకవర్గంలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఈ సంవత్సరం వర్షాలు సమృద్ధిగా కురవడంతో రైతుల పంటలు సమృద్ధిగా పండాలని అంజన్నను కోరుకున్నట్లు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంఛార్జి వొడితల ప్రణవ్ అన్నారు. జమ్మికుంట మండల పరిధిలోని నాగారం గ్రామంలోని ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి,స్వామి వారికి మకరతోరణాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నికల సమయంలో ఇక్కడికి వచ్చానని,తాను కూడా అంజన్న భక్తుడినేనని ఎంతో మహిమాన్వితమైన ఈ ఆలయానికి మరల రావడం సంతోషాన్ని కలిగించిందని, రాబోయే రోజుల్లో ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. నాగారం నుండి ఎల్లంపల్లి వెళ్లే మట్టిరోడ్డు పూర్తిగా పాడైందని ఈ దారి పూర్తయితే తమ ప్రాంతానికి రహదారి సమస్యలు తప్పినట్టుగా అవుతాయని, దీన్ని దృష్టిలో ఉంచుకొని, రహదారి నిర్మాణానికి నిధులు కేటాయించవలసిందిగా గ్రామ ప్రజలు కోరగా, సానుకూలంగా స్పందించిన ప్రణవ్ త్వరలోనే సంబంధిత మంత్రితో మాట్లాడి రహదారి నిర్మాణానికి కృషి చేస్తానని తెలిపారు. గతంలో చెప్పినట్టుగా హుజురాబాద్ ప్రజల అభివృద్ధి భాధ్యత నాదని,ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకాన్ని గడప గడపకు అందించేందుకు చర్యలు తీసుకుంటానని తెలిపారు. అనంతరం ఆలయ అర్చకులు ప్రణవ్ కు ఆశీర్వచనం అందజేశారు.

# బంగారు మైసమ్మ ఆలయంలో ఎమ్మెల్యే పూజలు

## - టెంపుల్ కు రూలక్ష విరాళం ఇచ్చిన ఎమ్మెల్యే



సికింద్రాబాద్, అక్టోబర్ 07 ( ప్రజామంటలు ): బంగారు మైసమ్మ ఆలయ అభివృద్ధి కి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రకటించారు. దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సోమవారం ఆయన సీతాఫల్ మండి డివిజన్ మధురానాగర్ లోని శ్రీ బంగారు మైసమ్మ అమ్మవారి ఆలయంలో లలితాదేవి అలంకారంలోని అమ్మవారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. పూజల అనంతరం ఆలయ చైర్మన్ గుర్రం పవన్ కుమార్ గౌడ్ ప్రసాదాలను అందజేసి పూలమాల, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంవత్సరం పొడవునా ఆలయంలో నిర్వహించే కార్యక్రమాలకు అవసరమైన నిధులకోసం పడుతున్న ఇబ్బందులకు స్వస్తి పలకాలని కోరారు. ఆలయ కమిటీ సభ్యులు, భక్తుల నుండి ఒకేసారి నిధులను సేకరించి డిపాజిట్ చేయడం ద్వారా వచ్చే ఆదాయాన్ని ఆలయంలో కార్యక్రమాలకు వినియోగించుకోవాలని సూచించారు. డిపాజిట్ కోసం తనవంతు గా లక్ష రూపాయల ను వెంటనే ఆలయ చైర్మన్ గుర్రం పవన్ కుమార్ గౌడ్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు ఢిల్లీ బాల్ రెడ్డి, కార్పొరేటర్ సామల హేమ, సభ్యులు ధన్ శేఖర్, ప్రకాష్, ప్రమోద్, నాయకులు బాలరాజ్ యాదవ్, శైలేందర్, ఎస్ ఆర్ హాస్పిటల్ రాజు, బాబురావు, ఏసూరి మహేష్, శ్రీకాంత్ రెడ్డి, డీఎస్ఎన్ రెడ్డి, గుర్రం మాధవి, లక్ష్మీ ఉన్నారు

# గ్రీవెన్స్ డే ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

## బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశం



జగిత్యాల అక్టోబర్ 7 (ప్రజా మంటలు) : ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని తెలిపారు.



# ఇజ్రాయెల్‌పై హెజ్‌బొల్లా క్షిపణుల వర్షం

- ఐడీఎఫ్ సైనిక స్థావరం లక్ష్యంగా దాడులు
- ఈ ఘటనలో పలువురికి గాయాలు
- గాజా యుద్ధానికి ఏడాది..

బీరూట్ (ప్రజా మంటలు):
ఇజ్రాయెల్-గాజా మధ్య యుద్ధం ప్రారంభమై సరిగ్గా నేటికి ఏడాది. ఈ నేపథ్యంలో హమాస్, హెజ్‌బొల్లాపై ఐడీఎఫ్ తమ దాడుల తీవ్రతను మరింత పెంచింది. ఇదే సమయంలో హెజ్‌బొల్లా కూడా ఇజ్రాయెల్ పై క్షిపణులు ప్రయోగించింది. ఈ ఘటనలో పలువురు గాయపడినట్లు తెలుస్తోంది. ఇజ్రాయెల్‌లోని మూడో అతిపెద్ద నగరం, పోర్ట్ సిటీ అయిన హైఫాపై సోమవారం తెల్లవారుజామున.. హెజ్‌బొల్లా 'ఫాది 1' క్షిపణులు ప్రయోగించింది. ఐడీఎఫ్ సైనిక స్థావరాన్ని లక్ష్యంగా చేసుకుని ఈ దాడి చేసింది. ఐదు రాకెట్లు తమ భూభాగాన్ని తాకాయని ఇజ్రాయెల్ ఆర్మీ ధ్రువీకరించింది. వీటి కారణంగా ఓ మెయిన్ రోడ్డు, రెస్టరంట్, ఇల్లు ధ్వంసమయ్యాయని వెల్లడించింది. ఈ ఘటనలో పది మంది గాయపడినట్లు స్థానిక మీడియా కథనాలు వెల్లడించాయి.ఇదిలా ఉండగా.. లెబనాన్ నుంచి రాత్రి వేళ 130కిపైగా రాకెట్లు తమ భూభాగంలోకి వచ్చాయని, వాటిని తాము అడ్డుకున్నట్లు ఐడీఎఫ్ వెల్లడించింది. మరోవైపు, బీరుట్‌పై ఇజ్రాయెల్ సైన్యం దాడులు కొనసాగుతున్నాయి. నిన్న రాత్రి నుంచి 30కి పైగా ప్రాంతాల్లో దాడులు చేసింది. ఏ క్షణమైనా దాడులు చేస్తామని ఇజ్రాయెల్ హెచ్చరికల నేపథ్యంలో ఇరాన్ (ఎతీజీని) అప్రమత్తమైంది. ఈ నేపథ్యంలో విమాన సర్వీసులను తాత్కాలికంగా నిలిపివేసిన టెహ్రాన్.. వాటిని పునరుద్ధరించింది. తొలుత ఆదివారం రాత్రి 9 గంటల నుంచి సోమవారం ఉదయం 6 గంటల వరకు విమాన సర్వీసులను నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. కానీ, ఆదివారం రాత్రి 11 గంటల నుంచే షెడ్యూల్ ప్రకారం విమాన సర్వీసులు ప్రారంభమయ్యాయని ఆ దేశ పౌర విమానయాన సంస్థ వెల్లడించింది.

# అవును.. మేం విఫలమయ్యాం

## - అక్టోబర్ 7 వైఫల్యాన్ని అంగీకరించిన ఇజ్రాయెల్ ఆర్మీ

టెల్అవీవ్ (ప్రజా మంటలు):
అక్టోబర్ 7వ తేదీన హమాస్ దాడిని నిలువరించడంలో తాము విఫలమయ్యామని ఇజ్రాయెల్ సైన్యం అంగీకరించింది. నేడు ఆ దేశ ఆర్మీచీఫ్ హెర్జి హలెవీ ప్రత్యేక సందేశం విడుదల చేశారు."ఇది సుదీర్ఘ యుద్ధం. ఇది సైనిక సామర్థ్యాలే కాదు.. మానసిక శక్తిని.. దీర్ఘకాలం పోరాడే సామర్థ్యాన్ని పరీక్షిస్తుంది. ప్రతిరోజు, వారం, నెలా గడిచేకొద్దీ శత్రువుల పరిస్థితి ఘోరంగా తయారవుతోంది. అక్టోబర్ 7కు దాడి జరిగి ఏడాది పూర్తయింది. ఆరోజు ప్రజలను కాపాడాల్సిన బాధ్యతల్లో మేము విఫలమయ్యాం. మన దేశాన్ని నాశనం చేయాలని చూసేవారు ఎప్పటికీ కోలుకోలేరని తెలుసుకోవాలి. దేశానికి ఒక తరం యోధులు, కమాండర్లు యుద్ధంతో చాలా అనుభవాన్ని సంపాదించారు. హమాస్ సైనిక విభాగాన్ని పూర్తిగా ఓడించాం. కానీ, ఉగ్రవాద సామర్థ్యాలతో పోరాటం కొనసాగుతుంది. ఇక మనం హెజ్‌బొల్లా సీనియర్ నాయకత్వం మొత్తం తుడిచిపెట్టుకుపోయింది" అని హెర్జి హలెవీ ఆదివారం విడుదల చేసిన సందేశంలో పేర్కొన్నారు.ఓవైపు గతేడాది అక్టోబర్ 7న హమాస్ చేతిలో బందీగా మారిన ఇడాన్ స్టీవీ అనే యువకుడు ప్రాణాలు కోల్పోయినట్లు సోమవారం ఇజ్రాయెల్ ప్రకటించింది. ప్రస్తుతం అతడి మృతదేహం కూడా హమాస్ వద్దే ఉందని పేర్కొంది. నోవా ఫెస్టివల్‌లో ఫొటోగ్రఫీ కోసం స్టీవీ అక్కడికి వెళ్లగా.. హమాస్ దళాలు దాడి చేయడంతో తన ఇద్దరు మిత్రులతో కారులో తప్పించుకొనే యత్నం చేశాడు. కానీ, వారిని హమాస్ మిలిటెంట్లు అడ్డగించారు. దీంతో మరో మార్గంలో వేగంగా వెళుతున్న వీరి కారు చెట్టును ఢీకొంది. అనంతరం హమాస్ సభ్యులు ఆ వాహనాన్ని చుట్టుముట్టి అతడి మిత్రులను కాల్చి చంపారు. స్టీవీని బంధించారు. ప్రస్తుతం హమాస్ అధీనంలో ఇంకా 97 మంది బందీలు ఉన్నారు.



ఇజ్రాయెల్‌పైకి ఏడాదిలో 26,000 రాకెట్లు..

ఇజ్రాయెల్ పై హమాస్ దాడి చేసి ఏడాది పూర్తయిన సందర్భంగా ఐడీఎఫ్ కీలక డేటాను వెల్లడించింది. గాజా పట్టీలో 17,000 మంది హమాస్ ఆపరేటివ్‌లను, ఇజ్రాయెల్‌లో 1,000 మంది ఉగ్రవాదులను మట్టుబెట్టినట్లు ప్రకటించింది.ఆ గ్రూప్‌ను పూర్తిగా ధ్వంసం చేసినట్లు తెలిపింది. వీరిలో 30 మంది హమాస్ బెటాలియన్, 165 మంది కంపెనీ కమాండర్లను మట్టుబెట్టినట్లు తెలిపింది.గాజాపట్టీలో 40,300 లక్ష్యాలపై దాడులు చేశామని.. మొత్తం 4,700 సొరంగ ప్రవేశమార్గాలను ధ్వంసం చేసినట్లు పేర్కొంది. అక్టోబర్ 8 నుంచి లెబనాన్‌లోని హెజ్‌బొల్లా కూడా తమపై దాడులు మొదలుపెట్టిందని ఇజ్రాయెల్ సైన్యం చెప్పింది. దీంతో తాము ఎదురుదాడుల్లో ఆ సంస్థకు చెందిన మొత్తం 800 మందిని మట్టుబెట్టగా వీరిలో 90 మంది టాప్ కమాండర్లు ఉన్నట్లు పేర్కొంది. అదే సమయంలో 11,000 హెజ్‌బొల్లా స్థావరాలను పేల్చేశామంది.ఏడాది వ్యవధిలో 26,000 రాకెట్లతో దాడులు జరిగాయని.. వీటిల్లో గాజా నుంచి 13,200, లెబనాన్ నుంచి 12,400 దూసుకురాగా.. మిగిలినవి యెమన్, సిరియా, ఇరాన్‌ల నుంచి ప్రయోగించారంది. వీటిల్లో వందల సంఖ్యలో రాకెట్లు ఆయా ప్రాంతాల్లోనే కూలిపోయినట్లు వెల్లడించింది. ఇక మొత్తం 728 మంది తమ సైనికులు, రిజర్విస్టులు ప్రాణాలు కోల్పోయినట్లు చెప్పింది.2023 అక్టోబర్ 7వ తేదీన ఇజ్రాయెల్‌పైకి హమాస్ బలగాలు విరుచుకుపడ్డాయి. నాటి దాడుల్లో మొత్తం 1,200 మంది ఇజ్రాయెలీలు ప్రాణాలు కోల్పోయారు. అదే సమయంలో 251 మంది కిడ్నాప్‌నకు గురయ్యారు. వీరిలో కొందరిని విడిపించగా.. మరికొందరు ప్రాణాలు కోల్పోయారు. హమాస్ వద్ద ఇప్పటికీ దాదాపు 100 మంది వరకు బందీలుగానే ఉన్నారు.



# హైదరాబాద్‌ను కాపాడుకుంటాం

- అందుకోసం ఆక్రమణలు తొలగించితీరుతాం
- నగరమంటేనే రాళ్లు,చెరువులు, పార్కులు
- మాది ముమమాటికీ ప్రజా ఎజెండానే
- గతపదేళ్లలో నగరంలో చెరువుల మాయం
- మూసీ సుందరకీరణలో పేదలకు న్యాయం చేస్తున్నాం
- విమర్శలే ఎజెండాగా విపక్షాలు పనిచేస్తున్నాయి
- డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క స్పష్టీకరణ



హైదరాబాద్ (ప్రజా మంటలు):
తెలంగాణలో నాలాలు, చెరువులు అక్రమించి.. అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారిపై రేవంత్ రెడ్డి సర్కార్ ఉక్కుపాదం మోపుతుంది. అందులోభాగంగా హైడ్రాను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అయితే ఈ హైడ్రాపై విపక్షాలు ఆరోపణలు గుప్పిస్తున్నాయి. హైడ్రా పేరుతో తమ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. తప్పుడు ఆరోపణలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారంటూ విపక్షాలపై ఆయన మండిపడ్డారు. హైడ్రాపై నిరాధార ఆరోపణలు చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అనేక అభివృద్ధి కార్యక్రమాలపై అపోహలు సృష్టిస్తున్నారని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అసహనం వ్యక్తం చేశారు. తప్పుడు ఆరోపణలు చేస్తూ.. ప్రతిపక్షాలు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు మేలు చేయాలనే ఆలోచనే తప్ప.. తమకు ఎలాంటి వ్యక్తిగత అజెండా లేదన్నారు. సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో భట్టి మాట్లాడారు. 2014 నుంచి 2023 మధ్య కాలంలో హైదరాబాద్, చుట్టు పక్క ప్రాంతాల్లో ఆక్రమణకు గురైన చెరువుల వివరాలను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులతో కలిసి భట్టి వివరించారు.ఇది ప్రజా ప్రభుత్వం.. పారదర్శకమైన ప్రభుత్వం. ప్రభుత్వంపై ప్రతిపక్షాలు నిరాధార ఆరోపణలు చేస్తున్నాయి. హైదరాబాద్‌లోని చెరువులు ప్రజల ఆస్తి అన్నారు. హైదరాబాద్ అంటేనే రాక్స్, లేక్స్, పార్క్స్. ఇవి హైదరాబాద్‌ను మరింత ఆకర్షణీయంగా మార్చాయి. నగరంలో గత కొన్నేళ్లుగా చెరువులు మాయం అవుతున్నాయి. మూసీని ఆధునికీకరించాలని గతంలో చాలా ప్రయత్నాలు జరిగాయి. శాటిలైట్ మ్యాప్‌ల ద్వారా చెరువుల ఆక్రమణలను గుర్తిస్తున్నాం అని భట్టి వివరించారు. రాష్ట్ర విభజన జరిగే నాటికి ఎన్ని చెరువులు ఉన్నాయి.. ఇప్పుడెన్ని ఉన్నాయి అనే వివరాలు సేకరిస్తున్నాం. హైడ్రాను తీసుకొచ్చింది సీఎం కోసమో, మంత్రుల కోసమో కాదు కదా. చెరువులు అన్యాక్రాంతం కాకుండా కొత్త నిబంధనలు తెచ్చుకున్నాం. చెరువులను భవిష్యత్ తరాలకు అందించాల్సి ఉందని భట్టి వివరించారు. ఇప్పటికైనా చెరువుల ఆక్రమణ ఆపాలి. మూసీలో మంచినీళ్లు లేకుండా డ్రైనేజీగా మార్చేశాం. గతంలో ఇతర దేశాల్లోనూ నదులు డ్రైనేజీల్లా ఉండేవి.. వాళ్లు మార్చుకున్నారు. ఇతర దేశాలు నదులను ఆస్తులుగా మార్చుకున్నాయి. మూసీ సుందరీకరణకు రూ.1.50 లక్షల కోట్లు ఖర్చు అవుతుందని ప్రతిపక్షాలు అంటున్నాయి. టెండర్లే పిలవకుండా రూ.లక్షన్నర కోట్లు అవుతుందని ఎలా చెబుతారు? మూసీ సుందరీకరణ అంశంపై ప్రతిపక్షాలు తమ ఆలోచనలు మాకు తెలియజేయాలి. మూసీ పరివాహక ప్రాంత ప్రజలకు ఎవరికీ ఇబ్బంది కలిగించం. ఇళ్లను తొలగించిన బాధితులకు వేరేచోట ఇళ్లు ఇస్తున్నాం. కూలగొట్టిన ఇళ్ల కంటే మెరుగైన ఇళ్లను ఇస్తున్నాం. ప్రజలకు మేలు జరగకూడదనేదే ప్రతిపక్షాల అజెండా. హైదరాబాద్‌ను గ్లోబల్ సిటీగా మార్చేందుకు ప్రతిపక్షాలు సలహాలు ఇవ్వాలి. పరిపాలనలో చిన్న చిన్న పొరపాట్లు జరిగితే సరిదిద్దుకోవడానికి మేం సిద్ధంగా ఉన్నాం అని భట్టి అన్నారు. అలాగే నగరానికి మూసి నది మణిహారంగా మార్చాలన్నదే తమ లక్ష్యమని ఆయన తెలిపారు. నగరంలో చాలా చెరువులు, పార్కులు, కబ్జాకు గురయ్యాయన్నారు. ప్రజలకు మేలు చేయాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. కొన్నేళ్లుగా కబ్జాలతో హైదరాబాద్‌లో చెరువులు మాయమైనాయని అన్నారు. చెరువుల అక్రమణతో ప్రజలకు పెను ప్రమాదం పొంచి ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మూసి నది పరివాహక ప్రాంతంలో అక్రమణలను సైతం రేవంత్ రెడ్డి సర్కార్ తొలగిస్తుంది. ఆ క్రమంలో పేదలు, మధ్యతరగతి వారి నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతుంది. ఈ నేపథ్యంలో విపక్షాలు సైతం స్పందించాయి. అందులోభాగంగా రేవంత్ రెడ్డి సర్కార్‌పై విమర్శలు గుప్పిస్తున్నాయి. ఇక ఇదే అంశంపై మల్కాజ్‌గిరి ఎంపీ, బీజేపీ నేత ఈటల రాజేందర్ సైతం స్పందించారు. అందులోభాగంగా రేవంత్ రెడ్డికి ఆదివారం ఎంపీ ఈటల బహిరంగ లేఖ రాశారు. లేఖలో హైడ్రా పేరుతో రేవంత్ సర్కార్ దూకుడు మీద వెళుతోందంటూ ఎంపీ ఈటల ఆగ్రహం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. ఇక బీజేపీ నేత, కేంద్ర మంత్రి బండి సంజయ్ సైతం హైడ్రాపై కీలక ఆరోపణలు చేశారు. మరో విపక్షం బీఆర్ఎస్ నేతలు అయితే.. హైడ్రా తీసుకుంటున్న నిర్ణయాలపై మండిపడుతున్నారు.ఈ క్రమంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్కపై విధంగా స్పందించారు.

# సామాన్యులపైకి బుల్డోజర్లా!

## రాష్ట్రాన్ని ఆగం చేసున్న సీఎం రేవంత్:కేటీఆర్



హైదరాబాద్ (ప్రజా మంటలు):
సామాన్యులపైకి సీఎం రేవంత్‌రెడ్డి బుల్డోజర్లను పంపి భయాన్ని సృష్టిస్తున్నారని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు.హైదరాబాద్‌ను కాపాడుకోవడం చేతగాక బుల్డోజర్లను పంపారని దుయ్యబట్టారు. హైడ్రా హైరానాతో హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ పడిపోయిందన్నారు. గత రెండు నెలల్లో రిజిస్ట్రేషన్లు పడిపోయి, ఆదాయం తగ్గిందన్నారు. కొత్త ఆదాయం సృష్టించకపోయినా ఫర్వాలేదుగానీ, ఉన్నది ఊడగొడుతున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్రాన్ని అసలేం చేద్దామనుకుంటున్నారని ప్రశ్నించారు.
మింగమెతుకు లేదు మీసాలకు సంపెంగ నూనె అన్న చందంగా రేవంత్ పాలన సాగుతోంది. కెటిఆర్‌ఎ ఎక్స్ వేదికగా విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చి పది నెలలు అవుతున్నా.. ఒక్క సంక్షేమ, అభివృద్ధి పథకం అమలుకు నోచుకోలేదు. రేవంత్ రెడ్డి పరిపాలన ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా తయారైంది. ఏ ఒక్క వర్గానికి కూడా ఇప్పటి వరకు ఒక్క సంక్షేమ పథకం అందలేదు. ఈ క్రమంలో రేవంత్ సర్కార్‌పై రాష్ట్ర ప్రజానీకం తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు.ఈ పరిస్థితుల నేపథ్యంలో రేవంత్ సర్కార్ పరిపాలనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు. మింగ మెతుకు లేదు.. కానీ మీసాలకు మాత్రం సంపెంగ నూనె కావాలె అన్నట్టునది రేవంత్ వైఖరి అని కేటీఆర్ విమర్శించారు. తెల్లారి లేస్తే బీద అరుపులు. రాష్ట్రం అప్పుల పాలైంది అని, డబ్బులు లేవని. మరొకవైపు మూసీ పేరిట ఈ లక్ష యాభై వేల కోట్ల సోకులు, ఆర్భాటం ఎవరికోసం? అని కేటీఆర్ ప్రశ్నించారు. ఈ సందర్భంగా రేవంత్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కేటీఆర్ మరోసారి గుర్తు చేశారు.

# రాష్ట్ర ప్రభుత్వంపై అసంతృప్తి ఉంటే నిరసనలేవి?

## - రుణమాఫీ మోడీకి కనిపించడం లేదా! - తుమ్మల

హైదరాబాద్ (ప్రజా మంటలు):
రాష్ట్ర ప్రభుత్వంపై అసంతృప్తి ఉంటే నిరసన సెగ తమకు తాకేదని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. గాంధీభవన్‌లో నిర్వహించిన 'మంత్రులతో ముఖాముఖి' కార్యక్రమంలో భాగంగా ప్రజలు, కాంగ్రెస్ కార్యకర్తల సమస్యలను ఆయన తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తుమ్మల మాట్లాడుతూ భారాస, భాజపాపై విమర్శలు చేశారు. మేం నిత్యం రైతులతో తిరుగుతున్నాం. ప్రభుత్వంపై అసంతృప్తి ఉంటే మాకు నిరసన సెగ తాకేది. అధికారం కోల్పోయిన బాధ ఒకరిది.. అధికారంలోకి రావాలనే బాధ మరొకరిది. రైతు రుణమాఫీ ప్రధాని మోదీకి కనిపించడం లేదా?' అని తుమ్మల వ్యాఖ్యానించారు.



DIGITALLY PRINTED AND PUBLISHED BY CH.V. PRABHAKAR RAO AT 6-3-144, bRAHMAN WADA, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL 2021/81092
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com